కెప్టెన్ జె.రామారావు మృతికి పలువురు సంతాపం



నవతెలంగాణ-అంబర్ పేట

భారత నౌకాదళ విశ్రాంత అధికారి కెప్టెన్ జె.రామారావు మృతి పట్ల ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ చైర్మన్ ప్రొఫెసర్ వేదకుమార్ మణికొండ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన నౌకాదళంలో పనిచేసిన కాలంలో విశిష్ట సేవా పతకం (వి.ఎస్.ఎం) పొంది కెప్టెన్ హోదాలో పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ తరువాత, సుస్థిర అభివృద్ధి మరియు వనరుల పరిరక్షణ యొక్క ప్రచారాన్ని హైలైట్ చేసే సామాజిక మరియు కమ్యూనిటీ కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆయన మూడేళ్ల పాటు చైర్మన్ గా పనిచేశారు.

పండుగల నేపథ్యంలో పోలీసుల ఈ ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గణేష్ ఉత్సవం, మిలాద్-ఉన్-నబీ పండుగల నేపథ్యంలో మంగళవారం ఈస్ట్ జోన్ డిసిపి ఆధ్వర్యంలోఆర్ ఏఎఫ్ బలగాలతో కలిసి ఈ ఫ్లాంగ్ మార్చ్ నిర్వహించారు. మంగళవారం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నుంచి గౌలిగూడ చమన్ ,గురుద్వార్, పుత్లిబౌలి , 94 గల్లి, సుల్తాన్ బజార్ మెట్రో స్టేషన్ ఆంధ్ర బ్యాంకు వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి సునీల్ దత్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ పృథ్వీధరావు, సుల్తాన్ బజార్ ఏసిపి బాల గంగిరెడ్డి, కాచిగూడ ఏసిపి శ్రీనివాస్, ఓయూ ఏసీపీ సైదయ్య చిక్కడపల్లి ఏసిపి జైపాల్ రెడ్డి , సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ కే ముత్తు, అఫ్జల్ గంజ్ ఇన్ స్పెక్టర్ నారాయణగూడ ఇన్ స్పెక్టర్, ఎస్ఐ లు,150 ఆర్ ఎఫ్ బలగాలతో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్య దర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ ముందు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించమని పూర్వీకులు చెబితే నేడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సీసం లాంటి ప్రమాదకరంగా చేసిన విగ్రహాలను నీటికుంటలో వేసి కలుషితం చేయడం ద్వారా తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సహజ సిద్ధంగా తయారయ్యే మట్టి ప్రతిమలను వాడాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆయన సూచించారు. సుమారు 600 వందలకు పైగా విగ్రహాలు పంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు షబ్బీర్, కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

70 కోట్ల మంది బీసీలను మోసం చేసిన ప్రధాని మోడీ

- బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి
- బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి
- 27 పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాలి
- నేడు నిరసన, ఆందోళన కార్యక్రమాలు
- జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గతంలో అగ్రవర్ణాలకు చెందిన ప్రధానులు చేయలేని మోసం నేడు బీసీ ప్రధాని అయిన నరేంద్రమోడీ దేశంలోని 70 కోట్ల మంది బీసీలను మోసం చేశారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళ వారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు ప్రధానంగా బడుగు బలహీన, అణగా రిన వర్గాల మహిళల కోసం మహిళా బిల్లును తీసుకురావాలని, కానీ మహిళా బిల్లు పేరుతో పటేళ్లు పోయి పటేలమ్మలు, రెడ్డిలు పోయి రెడ్డమ్మలు, దొరసానిలు వస్తారని విమర్శించారు.ఈ మహిళా బిల్లుతో భవిష్యత్తులో అసెంబ్లీ స్థానం బీసీ మహిళలకు దక్కే అవకాశం లేదని, బీసీలను చట్ట సభలకు అంటరానితనంగా చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టే మహిళా బిల్లు దేని కోసం, ఎవరి కోసం, ఏ మహిళలకు అని ఆయన ప్రశ్నించారు. జనాభా దమాషా ప్రకారం 62 శాతం ఉన్న బీసీలకు 62 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును 27 రాజకీయ పార్టీలు వ్యతిరేకిం చాలని డిమాండ్ చేశారు.బీసీ పార్లమెంట్ సభ్యులు బీసీల డిమాండ్లపై సమావేశాల్లో నిలదీయాలని లేకపోతే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్యామ్ కురుమ, విక్రమ్ గౌడ్, కుందారపు గణేశాచారి, గొడుగు మహేష్, గూడూరు భాస్కర్, జాజుల లింగం గౌడ్, ఈడిగ శ్రీనివాస్, సింగం నాగేష్, నరసింహ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కోటా లేకుండా మహిళా బిల్లును ఆమోదించం



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంట్లో ప్రవేశపెడ్తున్న మహిళా రిజరేషను బిల్లులో బీసీ వాటా, కోటా లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించమని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ర్యాలీలు చేపడుతామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుకులో బీసీ మహిళా కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యానగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ 73 సంవత్సరాల క్రితం ఎస్సీ,ఎస్టీ,బీసీలతో రిజర్వేషన్‌ల రాజ్యాంగం అవకాశం ఇస్తే అప్పుడు కూడా బీసీ రిజర్వేషన్లు తొక్కి పెట్టారన్నారు. ఎన్నికల ముంగిట్లో బీసీల చైతన్య అని తక్కువ అంచనా వేసి తీసుకున్న నిర్ణయంపై యావత్ బీసీ ప్రపంచం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. బీసీలను అణగదొక్కడంలో బీజేపీ, కాంగ్రెస్ తో సహా మద్దతు ప్రకటిస్తున్న అన్ని అగ్రకులాల పార్టీల వైఖరి ఒకటేనని స్పష్టమైందని అన్నారు. రాజ్యాగ సమసమాజ లక్ష్యాన్ని తొక్కిపెట్టి కొత్త పార్లమెంటు తీసుకొన్న చెత్త నిర్ణయమిదని ఆయన తెలిపాడు. చట్ట సభల్లో ఇప్పటికే వీరి ప్రాతినిధ్యం శూన్యం అయితే, రాబోయే ఈ నిర్ణయంతో బీసీ మహిళల ప్రాధాన్యత పూర్తి స్థాయిలో అడుగంటుతుందన్నారు. ఈ నిర్ణయంపై 21నజంతర్ మంతర్ వద్ద భారీ స్థాయిలో ఆందోళన నిర్వహి స్తూ ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసనల్లో వేముల రామక్రిష్ణ, నర్సింహా గౌడ్, రాందేవ్ పల్లెల , నీలం వెంకటేష్ మహిళా విద్యార్థినీ సంఘాలు పాల్గొన్నాయి.



గణేష్ ఉత్సవాలు సందర్భంగా కాచిగూడలోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాల యంలో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో బజరంగ్ సేన తెలంగాణ టీమ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు జరుపుకోవాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, లక్ష్మణ్, నరేష్, శంకర్, బబ్బి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్ పేట

గ్యారంటీ పథకాలను వివరిస్తూ పాదయాత్ర

- మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంటు పరిశీలకురాలు దీపా దాస్ మున్షి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రజలకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ. హైదరాబాద్ పార్లమెంట్ పరిశీలకురాలు దీపాదాస్‌మున్షి అన్నారు. మంగళ వారం గన్ ఫౌండ్రీ డివిజన్‌లో హనుమాన్ టెక్డి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి కె మూర్తి ఆధ్వర్యంలో ఆమె పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు కరపత్రాలను ప్రతి ఇంటికి అందిస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500, వంటగ్యాస్ సిలిండర్‌కు 500, రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా 15 వేలు, ఎరువులకు వ్యవసాయకూలీలకు 12 వేలు, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలానికి5లక్షలు, తదితర గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి,గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీకే మూర్తి, చంద్రమోహన్, సంజయ్ కుమార్ యాదవ్, శ్రీధర్ గౌడ్, కన్నయ్య లాల్, బండ అశోక్ కు మార్, మమ్మద్ రషీద్, జహంగీర్, నాయకులు పాల్గొన్నారు.

మా సమస్యలను పరిష్కరించండి

- రాజశేఖర్‌రెడ్డి ఎదుట తమ సమస్యలను తెలిపిన డ్రైవర్లు

నవతెలంగాణ-కంటోన్మెంట్



తమ సమస్యలను పరిష్కరించాలని పలువరు డ్రైవర్లు మల్కాజిగిరి బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. మంగళవారం బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌కేవీ టాక్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అత్తిమోని నగేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 33జిల్లాల దళిత టాక్సీ డ్రైవర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ కొన్ని బ్యాంకులు అధిక వడ్డీ వేసి ఇబ్బందులు పాలు చేస్తున్నారని, కరోనా సమయంలో ఈఎంఐ కట్టకపో వడం వల్ల వారికి బ్యాంకు వారు వడ్డీల పై వడ్డీ వేశారని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న దళిత బంధు పథకం అందట్లేదని డ్రైవర్లు తమ ఆవేదనను రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ టాక్సీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామని, అర్హత ఉన్న డ్రైవర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, టాక్సీ డ్రైవర్ కుటుంబలకు 5లక్షల ప్రమాద బీమాతో పాటు, నిరుపేద డ్రైవర్ కుటుంబాలకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేందుకుచర్యలు చేపడతామని, బ్యాంక్ లోన్ సమస్యను ప్రభుత్వం రాష్ట్ర ఐటీ పరిశ్ర మలు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి డ్రైవర్లకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీ యూ టాక్సీ సెక్టార్ రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఫాహిముద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ గాజులపాటి నరేష్‌తో పాటు గుని నాగరాజు, చిన్నా, ఉపేంద్ర, రఘు ప్రసాద్, కమిటీ మిత్రులు పాల్గొన్నారు.

గ్రాండ్ పేరేంట్స్ డే



నవతెలంగాణ-అంబర్‌పేట

కొండపూర్‌లోని వెస్టిఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాండ్‌పేరేంట్స్ డే ఉత్సవాన్ని మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు, గ్రాండ్ పేరేంట్స్ ఈ కార్యక్ర మంలో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ మంజుల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా, చిన్నారుల ఆట పాటలతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ ప్రభుత్వాన్ని ఓడించండి



- సీడబ్ల్యూసీ సభ్యురాలు, మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్

నవతెలంగాణ- బేగంపేట్

ప్రజల సంక్షేమం కోసమే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇచ్చిందని సిడబ్ల్యూసి సభ్యురాలు, మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. దోపిడి ప్రభుత్వంను గద్దె దించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సనత్ నగర్ నియోజకవర్గం లోని బన్సీలాల్ పేట డివిజన్లో సోమవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మీనాక్షి నటరాజ్యం మాట్లాడుతూ అవినీతి పాలనకు అంతం అందించాలంటే కాంగ్రెస్కు ఓటు వేయాలని సూచించారు. కర్ణాటక లాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ విజయం తథ్యమని చెప్పారు. డాక్టర్ కోట నిలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చి న హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందని భరోసా ఇచ్చారు. మహిళా శక్తి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూతతో పాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయవర్ధన్ నాయుడు, సంతోష్, వినయ్ రెడ్డి, రవీందర్ గౌడ్, ఆదిత్య, చిరంజీవి, రమేష్, విజయ్, ఇబ్రహీం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

- బీజేపీ మహంకాళి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు డాక్టర్ కొలను పద్మజ

నవతెలంగాణ-ముషీరాబాద్



మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణ యమని బీజేపీ మహంకాళి జిల్లా మహిళా మోర్చా ఉపా ధ్యక్షురాలు డాక్టర్ కొలను పద్మజ అన్నారు. గాంధీ నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కమిటీల్లో ను 33శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి బీజేపీ తన చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఆర్థిక, విదేశీ వ్యవ హారాల, రక్షణ లాంటి కీలక శాఖలను సైతం మహిళలకు కేటాయించిందని తెలిపారు. భారత దేశ మహిళల తరు పున, ముఖ్యంగా రాష్ట్ర మహిళల తరుపున నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్ల మెంట్ ఉభయ సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

- అన్ని పండుగలకు ప్రభుత్వం సమా ప్రాధాన్యత ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్ పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో రాఘవేంద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ వేడుకలకు ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలకు సమానంగా నిర్వహి స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దిడ్డిరాంబాబు, సీని యర్ నాయకులు డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, బాబు, జగ్గు యాదవ్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, మన్నె శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళా బిల్లులో ఉప కోటా ఉండాలి

- బీసీ మహిళ రిజర్వేషన్ కల్పించాలి
- తెలంగాణ బీసీ జాగృతి డిమాండ్ కే.పీ.మురళీకృష్ణ



నవతెలంగాణ-అంబర్‌పేట

మహిళా బిల్లును కేంద్రం ఆమోదించడం హర్షించదగ్గ విషయం, కానీ మహిళా బిల్లులో ఉపకోట బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌తో ఉప కోట కల్పించాలని వివిధ రాజకీయ పార్టీ లకు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు బీసీ ఎస్టీ ఎస్సీ మహిళలకు మహిళా బిల్లు 33 శాతంలో బడుగు బలహీన వర్గాల మహిళలకు చట్టసభల్లో ప్రాధాన్యత కేవలం రిజర్వేషన్ ద్వారానే బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో అవకాశం వస్తుందని, లేని పక్షాన అగ్రవర్ణ మహిళలకు మాత్రమే అవ కాశం వస్తూ చట్ట సభల్లో వారి ప్రాధాన్యత పెరుగుతూ ఈ మహిళా బిల్లు తోడ్పడుతుం దన్నారు. అందువల్ల ఎస్సీ ఎస్టీ బీసీ మహి ళలకు రిజర్వేషన్‌తో అవకాశం కల్పించాలని తెలం గాణ బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ తెలిపారు. లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తా రోకోలు చేస్తా మని అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరిస్తున్నాయన్నారు.

బీసీ సంక్షేమానికి రూ. 10వేల కోట్లు కేటాయించాలి



- తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు

నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి 10వేల కోట్లు కేటాయించాలి అని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ ఆధ్వ ర్యంలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద మంగళవారం బీసీ రాజకీయ చైతన్య దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు బెల్లపు దుర్గారావు హాజరై మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు తక్షణమే రుణాలు విడుదల చేయాలని, బీసీ కమిషన్‌లో ఎబిసిడి లుగా గౌరవ సభ్యులను నియామకం జరిపి స్వయం ప్రతిపత్తి కల్పించాలన్నారు. బీసీ కమిషన్ కు ప్రభుత్వంచే చట్టబద్ధ నిర్ణయాధికారాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు. బీసీ కులగనన చేపట్టాలని కోరారు.ఎంబీసీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలన్నారు.ఈ దీక్షలో అధికార ప్రతినిధి భాస్కర్, పూర్ణచందర్ రాజు ,వసంత రాయలు, రాజు పసుపులేటి కర్ణాకర్ కందూరు వెంకటరాముడు అహ్మద్ హుస్సేన్, సంఘ వీరప్ప, పూస సత్యం, మంగిళ్ళపల్లి శంకర్, రానా నగేష్ సింగ్, షేక్ సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు

అర్హులైన వాళ్లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

నవతెలంగాణ కంటోన్మెంట్



మోండా డివిజన్ పరిధిలోని అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు కల్పించాలని కోరుతూ మంగళవారం డివిజన్ కార్పొరేటర్ కొంతమ దీపిక అధికారులను రెవిన్యూ అధికారులను కలిశారు రెవెన్యూ అధికారి రవికుమార్, తహసీల్దార్‌ాండు నాయక్‌ను కలిశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రెం డవ దశలో డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం పలు సమ స్యలను కూడా వారి దృష్టికి ఆమె తీసుకెళ్లినట్లు తెలిపారు. దీపికతో పాటు సీనియర్ నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తిగా అవినీతిమయమైన సీఎం కేసీఆర్ ప్రభుత్వం



- సీడబ్ల్యూసీ సభ్యురాలు, షాలాపూర్ ఎమ్మెల్యే ప్రణితి షిండే

నవతెలంగాణ - ముషీరాబాద్

కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని, మంత్రులు కేవలం డబ్బు సంపాదన కోసమే ఉన్నారని, పదవులను దుర్వినియోగం చేస్తున్నారని సిడబ్ల్యుసి సభ్యురాలు, మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్, షాలాపూర్ ఎమ్మెల్యే ప్రణతి షిండే విమర్శంచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు ఆధ్వర్యంలో అడిక్‌మెట్ డివిజన్ టీఆర్టీ క్వాటర్స్ లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యుసీ సభ్యురాలు, మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్, షాలాపూర్ ఎమ్మెల్యే ప్రణితి షిండే హాజరై రోడ్డు పక్కల ఉన్న చిరు వ్యాపారులను, ఇళ్లలోని మహిళలను కలిసి కరపత్రాలను అందచేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోతున్న ఆరు గ్యారంటి కార్డుల గురించి ఆమె ప్రజలకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి ఒక్కో సిడబ్ల్యుసి సభ్యులం వచ్చామని, కాంగ్రెస్ పార్టీ తెస్తున్న ఆరు గ్యారంటి కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా అదే జరగబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిఎస్.కేశవ్, అంజిరెడ్డి, తేజ గౌడ్, టిల్లు, సమద్, దినేష్, చారి, రమేష్, కరీం, ఇబ్రహీం, అంజయ్య గౌడ్, ఆంటోని, నర్సింహా, సుదాకర్ తదితరులున్నారు.

'అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే

- మహారాష్ట్ర టీపీసీసీ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రానున్న ఎన్నికల్లో రాష్ట్రాలతో పాటు దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని ముంబాయి ఎమ్మెల్యే, మహారాష్ట్ర టీపీసీసీ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ ప్రకటించిన గ్యారెంటీ కార్డుతో మంగళవారం నగరంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సమీర్ కుర్చీ నేతృ త్వంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మిట్టకంటి వినోద్‌రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణిరెడ్డిలతో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ కార్డుల వెనక సంతకాలు చేసి పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం తమకుఈకార్డును చూపించి ఆరు పథకాలను అందుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఓడిపోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని ఆమె కోరారు.

సర్వర్ డౌన్‌తో రోగులకు ఇబ్బందులు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



కోఠి ఈఎన్‌టి ఆస్పత్రికి నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు వైద్యం చికిత్స కోసం వస్తుంటారు. ఈ క్రమంలో పేరు నమో దు ప్రక్రి యలో సైట్ లో సర్వర్‌డౌన్ కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన రోగులు తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఆస్పత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ శంకర్ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరించారు.

బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్ నేత చెరుకు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ముఠా జైసింహ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ కొండా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, బి.శ్రీనివాస్, గౌరీ శంకర దేవాలయం చైర్మన్ పులిగిల్ల శ్రీధర్ చారి, ముషీరాబాద్ మహంకాళి దేవాలయం చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, నాయకులు అజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలపై ఉన్నతాధికారులతో సమావేశం

నవతెలంగాణ-ఓయూ



డివిజన్ పలు సమస్యలపై ఉన్నతాధికారులతో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బుధవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ చర్చించి పర్యటించారు. సాయి చిత్రనగర్ సెయింట్‌జోసెఫ్ స్కూల్ పక్కన డ్రయినేజ్ మ్యాన్‌హెూల్స్, ఓవర్ ఫ్లో సమస్య, రామ్‌రెడ్డినగర్ డ్రయినేజ్ ట్రంక్ లైన్ 10మిటర్స్ పైప్‌లైన్ల పనులు, పెండిం గ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రిజిస్టర్ రిటైర్డ్ కార్నెల్ సంజయ్ కపూర్ , జల మండలి సీజీఎం నాగేందర్ , జీఎం సంతోష్, డీజీఎం రజనీకాంత్‌రెడ్డి, ఎఈ ఆసిఫ్‌అలీ, రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు సుమన్‌రావులు పాల్గొన్నారు.



సీడబ్ల్యూసీ సభ్యురాలు, ధారవి అసెంబ్లీ (ముంబాయి) ఎమ్మెల్యే వర్ష గైక్వాడ్‌ని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి సోమవారం బంజారా హిల్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఎస్టీ సెల్ చైర్మెన్ ధనరాజ్ రాథోడ్, జూబ్లీహిల్స్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బళ్ళు రాథోడ్‌లు, మహిళలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ వినాయకుడిని దర్శంచుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ వినాయకుడు దశవిద్యా మహా గణపతిగా ఆదివారం నుంచి భక్తులకు దర్శనిమస్తు న్నారు. దాదాపు 63 అడుగుల ఎత్తులో ఉన్న ఖైరతాబాద్ గణేశునికి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ దర్శనం చేసుకుని పూజలు చేశారు. వారి తో పాటు తొలి పూజలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే దాన నాగేందర్, బీసీ కమిషన్ చైర్మెన్ వకులవరం కృష్ణ మోహన్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి,స్థానిక కార్పొరేటర్ విజయరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ రోజే దాదాపు లక్ష మంది భక్తులు ఖైరాతబాద్ గణపతిని దర్శించుకునే అవకాశం ఉందని పోలీసులు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బారీకేడ్లు,క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మరోవైపు గణేష్ చతుర్థి అంటే చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అంగరంగ వైభవంగా జరుపుకుంటామన్నారు. అనం తరం హర్యానా గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడారు. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఇందులో భాగంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో 11 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు, సెప్టెంబర్ 18 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఈ ఆంక్షలు ఉంటాయని నగర ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి

- డీహెచ్ డాక్టర్ శ్రీనివాసరావుకు వినతి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ఎఎన్ఎం నోటిఫికేషన్ పొడిగించాలని, పిఆర్సీ బకాయిలు వెంటనే ఇవ్వాలని, ఏజ్ రిలాక్సేషన్ పెంచాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం డీ హెచ్ డాక్టర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందిం చారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ మా ట్లా డుతూ సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చా లని, అదేవిధంగా సమ్మె కాలపు వేత నాలు ఇస్తామని హామీ చెల్లించాలన్నారు. 2021 పీఆర్‌సీకి సంబంధించిన బకాయిలను 15వ తేదీ లోపు వేస్తామని చెప్పి ఇంత వర కు రాలేదు అన్నారు. ఏఎన్ఎం నోటిఫికేషన్ రద్దు చేయ మని డిమాండ్ చేశామని, కానీ ప్రభుత్వం మొండిగా ఉన్న నేపథ్యంలో ఏఎన్ఎంలు నోటిఫికేషన్‌లో ఇచ్చిన పోస్టులకు అప్లై చేసుకుంటున్న క్రమంలో సర్వీస్ సర్టిఫికెట్లు లేటుగా ఇవ్వడం మూలంగా నోటిఫికేషన్ గడువు పూర్తయింద ని, గడువు పొడిగించాలలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టు ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏఎన్ఎం నోటిఫికేషన్ పది రోజులు పొడిగిస్తున్నామని, పిఆర్సీ బకాయిలు ఫైలు మూమెంట్‌లో ఉందని చెప్పారు. ఇతర సమస్యలపై ప్రభు త్వం ముగ్గురితో వేసిన కమిటీ త్వరలో అన్నీ యూనియన్లను చర్చలకు ఆహ్వానించి కమిటీ చర్చిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు కుమార స్వామి నగర ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నగర నాయకులు లక్ష్మీ, రమా నాగమణి, సుహాసిని పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

నవతెలంగాణ-ఓయూ



గణపతి నవరాత్రులను పురస్కరించుకుని సికింద్రాబాద్ చిలకలగూడా మున్సిపల్ మైదానంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టేడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాగణపతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక అలంకర ణలు చేసి మండపంలో గణనాథుడిని ప్రతిష్టించారు.ఈ సందర్భంగా బండపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించేలా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండేలా గణపయ్యను వేడుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తరలివచ్చి మహా గణనాథుడిని దర్శించుకున్నారు.

గణేశునికి డీహెచ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



కోఠి డీఎంహెచ్ఎస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేశునికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డీ హెచ్) డాక్టర్ శ్రీనివాసరావు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, హరి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను ప్రతి గడపకు చేరవేస్తాం : మర్రి ఆదిత్య రెడ్డి



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను సనత్ నగర్ నియోజక వర్గంలోని ప్రతి గడపకు చేరవేస్తామని ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యులు, మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యరెడ్డి అన్నారు. గడప గడపకు గ్యారెంటీ కార్డుల కార్యక్రమాన్ని సోమవారం నియోజకవర్గ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకు రాలు మీనాక్షి నటరాజన్, డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి ఇంటింటిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వివరించారు. అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని అమలు చేస్తామని, సామాజిక తెలంగాణ సాకా రానికి బాటలు వేస్తామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మోసకారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని, సనత్ నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఆదిత్యరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్. విఠల్, డాక్టర్ శివకుమార్ లాల్, శైలేష్ గౌడ్, కృష్ణ యాదవ్, సత్యనారాయణ, వేద ప్రకాశ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, త్రికాల మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహాగణపతికి పట్టు వస్త్రాలు సమర్పణ

నవతెలంగాణ-ఓయూ



ఖైరతాబాద్ గణేశ్‌డికి ప్రభుత్వం తరపున పలువురు ప్రముఖులు, అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరా బాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సాయి సౌందర్యరాజన్, హర్యా నా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, స్థానిక శాసన సభ్యులు దానం నాగేందర్‌తో కలిసి గణనాధునికి పట్టు వస్త్రా లు సమర్పించారు. ఈ కార్య క్రమంలో చైర్మెన్ శ్రీ గజ్జల నాగేష్ , బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విజయారెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఐఐడి హెచ్ఆర్సీ నూతన కార్యవర్గం నియమకం

నవతెలంగాణ-బంజారాహిల్స్



దేశములోనున్న ఇంటీరియర్ డిజైన్ నిపుణుల కోసం స్వీయ-నియంత్రణ మార్గ దర్శకాలను తీసుకొని రానున్నట్లు ఐఐఐడి జాతీయ అధ్యక్షుడు, సరోష్ హెచ్ వాడియా వెల్లడించారు. మంగళవారం సోమాజిగూడ గ్రీన్‌ల్యాండ్స్‌లోని ఐటీసీ కాకతీయలో జరిగిన ఇన్వెస్టిచర్ వేడుకలో ఇంటీరియర్ డిజైనర్ల సంస్థ ఐఐఐడి(ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్, హైదరాబాద్ రీజినల్ చాప్టర్ కొత్తకార్యవర్గ సభ్యులను ఎన్నికున్నారు.చైర్‌పర్సన్‌గా పల్లవి అంచూరి, కార్యదర్శిగా నవీన్‌కుమార్ చలసాని, కోశాధికారిగా సిఎస్,రాకేష్ వాసులు 2023-25 వరకు బాధ్యతలు స్వీకరిం చను న్నట్లు సరోష్ హెచ్‌వాడియా తెలిపారు. పల్లవి అం చూరి, ఇంజనీర్ రవి అంచూరితో కలిసి గత 23 సం వత్సరాలుగా ఆర్కిటెక్ట్, ఇంటీరియర్ డిజైనర్‌గా పని చేస్తు న్నారు. ఆమె హైదరాబాద్‌లోని వివిధ ఆర్కిటెక్చర్ కాలేజీలలో విజిటింగ్ ఫ్యాకల్టీ గెస్ట్ లెక్చరర్ కూడా పని చేసినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులతో సరోష్ వాడియా ప్రమాణ స్వీకారం చేయించారు. మనీష్ బ్యాంకర్ ఆఫ్ టావో ఆర్కిటెక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ పుణె ముఖ్యోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మనోజ్ వాహి,మాజీ ఛైర్మన్ ఎన్. ప్రవీణ్ కుమార్,చైర్మన్-ఎలెక్ట్ సందీప్ జైన్,వైస్ ఛైర్మన్ ఆఫ్ ట్రేడ్ అమిత రాజ్,కార్యదర్శి గౌరవ్ పెర్షాద్, జీనత్ హిరానీ,మనీష్ పుట్నాని ఎంసి సభ్యులు, ఎన్.వెంకట సుబ్బారావు, సుస్మితా సుబుధ్ కో-ఆప్ట్ సభ్యులుగా పాల్గొన్నారు.

మహాగణపతికి తొలి పూజలో పాల్గొన్న గవర్నర్ తమిళసై

నవతెలంగాణ- బంజారాహిల్స్



వినాయక చవిత పండగ సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ మహా గణపతికి తొలి పూజలు రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ నిర్వహించారు. 63 అడుగుల ఎత్తులో కొలువుదీరిన శ్రీమహా విద్యాగణపతిగా ఈ ఏడాది భక్తుల నీరా జనాలు అందుకోనున్నారు. ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో 75 అడుగుల కండువా పట్టు వస్త్రాలు సమర్పించారు. దాదాపుగా 300 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తుతో ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది భారీ గణపయ్యకు 75 అడుగుల కండువా జంజం గరికమాలను సమర్పించారు. సోమవారం ఉదయం 7 గంటలకు రాజ్ దూత్ చౌరస్తా నుంచి అద్భుతంగా అలంకరించిన గుర్రపు బగ్గీలో పట్టు వస్త్రాలు కండువా జంజం గరికమాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రచరణలు, కళాబృందాల కోలాటాల నడుమ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి 75 అడుగుల జంధ్యాన్ని, 75 అడుగుల కండువాను హైదరాబాద్ సిటీ స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, 75 అడుగుల గరికమాలను ఐఏఎస్ అధికారి వెంకటేష్ సమర్పించారు.అమ్మవార్లకు పట్టు వస్త్రాలను హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన యూనివర్సిటీ బీసీ నీరజ ప్రభాకర్లు అందజేశారు. అనంతరం గవర్నర్ తమిళసై గణనాథుడికి మొదటి పూజలు నిర్వహించగా హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు ఏకదంతుల్ని దర్శించుకున్నారు. లక్షల మంది భక్తులు తరలి వస్తుండడంతో గణపతికి నాలుగు వైపులా భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ ప్రధాన రహదారి గుండా రైల్వే గేట్ వైపు నుంచి వచ్చే భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా గణపతి వద్దకు చేరుకున్నారు.జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా లక్డీకపూల్ వైఫ్ నుంచి వచ్చే భక్తులను అనుమతిస్తున్నారు. ఐమాక్స్ మీదుగా వచ్చే భక్తుల కోసం టెక్స్ట్ బుక్ ప్రింటింగ్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన భారీ కేడ్ల నుంచి అనుమతి ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

ఓయూలో మట్టి గణపతుల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడదాం

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి, భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కొప్పుల హరిదిప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంనికి భారస పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ వీరమళ్ల రామ్ నర్సింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహా లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణనికి హాని చేయని మట్టి గణపతిలను పూజించాలని కోరారు. చిపలపల్లి మహేష్, గట్టి వంశికృష్ణ, పెద్దపురం సాయి కిరణ్, భూక్యా రాజు, రవినుతాల సాయి కుమార్, శివ పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికల్లో అన్ని స్థానాల నుంచి పోటీ

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-బంజారాహిల్స్



రాబోవు సాధారణ ఎన్నికలలో నేతాజీ సుభాష్ చం ద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ పార్లమెంట్ స్థానా లకు పోటీ చేస్తుందని ఆ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలను పార్టీ కండువా కప్పి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అడ్డుకట్ట వేస్తున్న ఆశాభావంతోనే బీజేపీలో చేరానని బీజేపీ ఆదిశగా చర్యలకు ఉపక్ర మించక పోవడంతో దానికి రాజీనామా చేసినట్లు చెప్పారు. దేశ స్వాతంత్రం కోసం ప్రత్యేక సైనిక దళాలను ఏర్పాటు చేసిన మహెూన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ స్థాపించిన పార్టీలోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తనపై నమ్మకంతో ఎన్నికల కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ దేశ్ పాండే,రాములు యాదవ్, లక్ష్మీనారాయణ, ప్రకాష్,వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం ఫలించిన వేళ..!



- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

'నారీ శక్తి దేశికి శక్తి' అని నినదిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని అలాగే ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యావాదాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి తెలిపారు. ఈ బిల్లు తీసుకొచ్చినందుకు సంతోషంగా ఉందని, నూతన పార్లమెంట్ భవనంలో బిల్లు నారి శక్తి (మహిళ రిజర్వే షన్) పెట్టుబోతున్నట్లు తెలపడాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తామని వారు ఇప్పటికే తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం పలికింది, మహిళలకు అత్యంత సమాన స్థానం దక్కిపించినందుకు కల్వకుంట్ల కవితకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్క మహిళలు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ గ్యారెంటీ హామీలతో పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-ఓయూ



ఏఐసీసీ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం సం తోష్ కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన పాద యాత్ర నిర్వహించారు. సోనియ గాంధీ ఇచ్చిన 6గ్యారంటీలను, కర్ణాటక మంత్రి సీడబ్ల్యూసీ మెంబర్ కె.జె.జార్జ్‌తో కలిసి ఆదాం సంతోష్ కుమార్, డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదాం ఉమాదేవి, ఎన్ఎస్ యుఐ స్టేట్‌వైస్ ప్రెసిడెంట్ ఆదాం సృజన్, అనిల్ కుమార్, జయరాజ్, లడ్డు, సతీష్, కిరణ్, అబ్బు మగ్దూం బాబు భిన్న, చింటూ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి అక్రమాలపై పోరాటం ఆగదు



- బీజేవైఎం నేత టీం సాయి

నవతెలంగాణ-బంజారాహిల్స్

మల్కాజిగిరి నియోజకవర్గంలో మైనంపల్లి అను చరుల ఆగడాలు పెరిగి పోయాయని, నియోజకవర్గం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన శాసనసభ్యుడు అదే ప్రజల భూములను అక్రమంగా లాక్కుంటూ ప్రజా కంఠకుడిగా మారాడని బీజేవైఎం స్థానిక నేత టీం సాయి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం టీం సాయి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో భూ బాధితులతో సమావేశం నిర్వహించిన మాట్లాడారు. సమస్యను జీహెచ్ఎంసీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా పోరాడుతామని, ఒకవేళ అధికా రులు న్యాయం చేయకుంటే కబ్జాలు చేసి నిర్మించిన నిర్మా ణాలపై ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. కేసుల విషయంలో భయపడేది లేదని,ఇంకా ఎన్ని కేసులు పెట్టిన అవినీతిపరుడైన మైనంపల్లి భూకబ్జాల అక్రమాలు వెలికి తీసి ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు కనకమ్మ, జోయాన్, కళ్యాణి,సంధ్య అలాగే పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం

నవతెలంగాణ-కంటోన్మెంట్



పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దక్కుతం దని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో సనత్‌నగర్ నియోజక వర్గానికి చెందిన 2వవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఇప్పటి వరకు పేదలకు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మని, పార్టీలకు అతీతంగా ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఆన్‌లైన్ డ్రా ద్వారా ఎంపిక చేసిన 500 మందికి కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో లబ్ధిదారులు బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

దుబాయ్ హ్యాండ్సమ్ పోటీలకు నగర యువకులు

నవతెలంగాణ-బంజారాహిల్స్



త్వరలో జరగనున్న హ్యాండ్సమ్ పోటీలకు నగరానికి చెందిన ముగ్గురు యువకులు ఎంపికైనట్లు గ్లోబల్ హ్యాండ్సమ్ ట్రెజర్ ఈవెంట్ నిర్వహకులు సుహాసిని పాండ్యం తెలి పారు. మంగళవారం బం జారాహిల్స్‌లోని కమలాపురి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో హైదరాబాద్‌లో నిర్వ హించిన గ్లోబల్ హ్యాండమ్ ట్రెజర్ ర్యాంప్ వాక్‌లో విజేతలుగా నిలిచిన వారు అందుకున్న ట్రోఫీలను ప్రదర్శించారు. టీమ్ విభా గంలో పి.జయంత్‌రెడ్డి, అడల్ట్ విభాగంలో షారంగ్ పాత్రో, క్లాసిక్ విభాగంలో శ్రీనివాస్‌గౌడ్ గెలుపొందినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్లోబల్ హ్యాండ్సమ్ ట్రెజర్ ఈవెంట్‌లో అవకాశం కల్పించిన సుహాసిని పాండ్యంకు వారు కతజ్ఞతలు తెలిపారు. త్వరలో దుబాయ్ వేదికగా జరగబోయే ఇంటర్నేషనల్ గ్లోబల్ హ్యాండ్సమ్ ట్రెజర్ పోటీలకు తాము ఎంపికయ్యామని అక్కడ కూడా విజయం సాధించి తీరుతామని ఆశభావాన్ని వ్యక్తపరిచారు.

డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలి

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి వినతి పత్రం

నవతెలంగాణ-ముషీరాబాద్

డీఎస్సీ పరీక్షలను నాలుగు నెలల వరకు వాయిదా వేయాలని నిరుద్యోగ జేఏసీ బీసీ యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నిరు ద్యోగులతో కలసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నీల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ. గందరగోల పరిస్థితు లలో హడావిడిగా సంబంధంలేని విధంగా నోటిఫికేషన్ జారీ చేసి కేవలం రెండు నెల లు మాత్రమే పరీక్షలకు సమయము కేటాయించడంతో అభ్యర్థుల యొక్క సన్న ద్ధతకు తగిన సమయంలో సిలబస్ పూర్తి చేయలేని పరిస్థితి నెలకొన్నది ఈ తక్కువ సమ యంలో అభ్యర్థులు పరీక్షలు రాసిన ఫలితం శూన్యంగానే ఉంటుంది అని తెలిపారు. ఇటీవల ప్రకటించిన 5089 టీచర్ పోస్టుల ప్రకటనను వెంటనే విరమింప చేసుకొని గత సంవత్సరం లో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేసిన 13086 టీచర్ పోస్టులకు జతగా ఇటీవల ఉపా ధ్యాయుల బది లీల వల్ల ఏర్పడిన 9979 ఖాళీలను కూడా పూర్తిస్థాయిలో 23065 పోస్టులతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయా లని డిమాం డ్ చేశారు. పరీక్ష విధానాన్ని ఆన్‌లైన్‌లో కాకు ండా ఆదరఖాస్తులను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన లాస్య నందిత

- బిల్లు ఆమోదంపై సంబరాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవ వల్లే మహిళా బిల్లుకు ముందడుగు సాగిందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత అన్నారు. మంగళవారం బిల్లుపై చర్చ సాగడంతో ఈ మేరకు లాస్య నందిత ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా బిల్లు కోసం ఎమ్మెల్సీ కవిత ఎంతో క్రుషి చేశారని ప్రశంసిస్తూ, కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత కృషి వల్లే ఇదంతా సాధ్యమైందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత వెల్లడించారు.

అందరి అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి : దానం

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందరి అభివృద్ధి కాంక్షించేది బీఆర్ఎస్ పార్టీ అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేంద్ర అన్నారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని బంజారా భవన్‌లో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఓ అందని ద్రాక్షలాగా ఉండేదని, కేసీఆర్ హయాంలో కల నెరవేందన్నారు. ప్రతిపక్షాలు ఉచిత హామీలకే పరిమితం అయ్యాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో అధ్యక్షులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

Hon ble సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తి

I.A.No.52 OF 2023

IN

OS.No.128 of 2022

Between:

1) వడ్డె బోదాస్ బాలయ్య S/o .....వాది

మరియు

1) వడ్డె బోదాస్ R .రాములు Died by l rsondothes ....ప్రతివాదులు

To,

R2 1) వడ్డె Bodasu Anjamma W/o Ramulu aged 62 years Occ; House Hold

R5 2) వడ్డె బోదాస్ Lokesh S/o Ramulu Age.26 Occ;pvt job Both R/o.H.No.2-293/82/DBN/J-90దుర్గ భవాని,ఫిలింనగర్.

R7 3)భాగ్యమ్మ W/o కృష్ణయ్య Age.35 Occ;Aone Hold R/o.H.No.8-2-293/82/VN/26,Vinayak Nagar,Filim Nagar,Jubli Hills.

ఇందు మూలంగ పై తెలిపిన ప్రతివాదులు R2,R5,And R7.లు కోర్టు నోటీసులు తీసుకొనకుండ ఇంట్లో లేనట్లు తిప్పి పంపడం వలన గౌరవ న్యాయ స్థానం ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ ప్రకటన ద్వారా పై వ్యక్తులకు తెలియపరుచనది.ఏమనగా నాక్లయింట్ అయిన వాది సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తి నందు భాగపరిష్కారం దావా వేసి ఉన్నాడు.అట్టి కేసులో ప్రతివాది అయిన బోదాస్ రాములు చనిపోయినందున అతని వారసులకు కేసులో చెర్చవలసినదిగ పిటిషన్ వేసి ఉన్నారు.అట్టి కేసు పై తెలిపిన ప్రతివాదులు R2,R5,And R7. హాజరు కొరకై తేది 3.10.2023 నాడు ఉదయం 10.30ని॥లకు గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు తాము స్వయంగ గాని లేదా తమ న్యాయవాది ద్వారా గాని హాజరు అయి తమ వాదన వినిపించుకోగలరు.లేని యెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును

"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"

S.BHASKAR REDDY
J.SRIKANTH
Advocates
Kalwakurthy
Cell No.9440886746

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని గబ్బిలాల్‌పేట్‌కు వెళ్లే దారిలో ఉన్న సిక్కులోని బావి సమీపంలో మంగళవారం ఉదయం ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి 108వాహనంలో ఆ వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతిదాడని నిర్ధారించారు. మృతుడి బ్యాగ్‌లో ఆధార్ కార్డు పరిశీలించగా బహార్పేట గ్రామం, నారాయణపేట మండలానికి చెందిన వడ్డే బాలకృష్ణ, తండ్రి: వడ్డే బాలప్పగా గుర్తించారు. ఎవరైనా తెలిసిన వారు ఫోన్ నెంబర్ 8712662097, 9951765915, 8712580147 సంప్రదించాలని తెలిపారు.

'అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి'



నవతెలంగాణ-కాప్రా

అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కుషాయిగూడ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ప్రతి మంగళవారం పూలమాల వేసే కార్యక్రమం 300 రోజులకు చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మస్తార్జి, గౌరవాధ్యక్షులు గొల్లూరి అంజయ్య, కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్, డిపో ప్రెసిడెంట్ హరీశ్, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ శ్రీనివాస్ చైర్మెన్ రాజయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలవి పరిపక్వత లేని హామీలు



- తెలంగాణ పథకాలను అమలు చేసే దమ్ముందా?
- ఎవరెన్ని ప్రచారాలు చేసినా బీఆర్‌ఎస్‌దే గెలుపు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులు పరిపక్వత లేని హామీలు ఇస్తున్నారని, దమ్ముంటే ఆయా పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే పథకాలను అమలు చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ డివిజన్‌ల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు మతి భ్రమించి పోయిందన్నారు. అందుకే అమలుకు సాధ్యం కానీ హామీలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని రకాల వాగ్దానాలు వేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మంద సంజీవరెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

అమరవీరులను మోడీ హేళన చేయడం సిగ్గు చేటు

- తెలంగాణపై మోడీ మరోసారి అక్కసు
- బీఆర్‌ఎస్ యువ నాయకులు ఉప్పరి విజయ్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారిని ప్రధానిమోడీ హేళన చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటని బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు ఉప్పరి విజయ్ అన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ ఇలాంటి వాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ విభజన హామీ చట్టంలో తెలంగాణకు రావాల్సిన విద్యాసంస్థలు, పరిశ్రమలు, నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం, నేడు ప్రధానమంత్రి హెూదాలో ఉండి రాష్ట్రాల విభజన సహేతుకంగా లేదని చెప్పడం సిగ్గుచేట్టన్నారు. తెలంగాణ బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీ మాటలను ఖండించాలని డిమాండ్ చేశారు. మోడీ తన మాటలను వెనక్కి తీసుకొని అమరవీరులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నేతల దీక్ష



నవతెలంగాణ-బోడుప్పల్

టీడీపీ అధినేత నారా చంద్రబాబును ఏపీ సర్కారు అక్రమంగా అరెస్టు చేయడంపై నిరసనగా టీడీపీ నేతలు చేపట్టిన నిరసన దీక్షలను పోలీసులు అడ్డుకున్నారు. మల్కాజిగిరి పార్లమెంటు టీడీపీ కార్యదర్శి వి.సన్ని, పీర్జాదీగూడ నగర టీడీపీ అధ్యక్షుడు కూతాడి నరసింహ, టీఎస్ఎస్ఎఫ్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్‌లను మేడిపల్లి సీఐ సైదులు, ఎస్సై క్రిష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ విజన్ ఉన్న నేతగా పేరున్న చంద్రబాబునాయుడును జగన్ సర్కారు కక్ష పూరితంగా అక్రమ పద్ధతులలో అరెస్టు చేసిందన్నారు.

టీడీపీ నిరసనకారులకు సీపీఐ(ఎం) మద్దతు



మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసన మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడలో టీడీపీ మద్దతుదారులు ర్యాలీ నిర్వహించారు. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ర్యాలీ నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో టీడీపీ నేతలు వి.సన్నీ కూతాడి నరసింహ, కెనరానగర్ వాసులు యూ.ఉషా, చైతన్య, రవి,సురేష్, హన్మంతరావు, శ్రీనివాస్, నర్సమ్మ ఉన్నారు. వారిని సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మద్దతు తెలిపారు.

విద్యార్థి చదువుకు 'బండారి' ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ డివిజన్ హెచ్‌బీ కాలనీకి చెందిన అనిల్ కుమార్, సరిత దంపతుల కుమార్తె ప్రవళిక St.Johnμs PG కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. ప్రవళిక కుటుంబ సభ్యులు కళాశాల ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న బండారి లక్ష్మారెడ్డి సైనిక్‌పూరిలోని తన కార్యాలయంలో మంగళవారం విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చాలా మంది విద్యార్థులకు బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, దూసరి నవీన్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాను సందర్శించిన కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ బస్తీ దవాఖానాను కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్య లక్ష్మి పథకం అమలు తీరుపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా చూడాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నేహా, సిబ్బంది, డివిజన్ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నర్సింహ, రాజుగౌడ్, ధనుంజయ్ గౌడ్, పుష్పలత, రాధాకృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల నిధులు పక్కదారి..!

- అస్తవ్యస్తంగా గ్రామ పంచాయతీల నిర్వహణ
- సర్పంచులు, కార్యదర్శుల కుమ్మక్కు
- జోరుగా అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు
- అందిన కాడికి స్వాహా
- కలెక్టర్‌కు ఫిర్యాదుల వెల్లువ



ఏదులాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామ పంచాయతీల్లో నిధులు పక్కదారి పడుతున్నాయి. జీపీ నిధులను అధికారులు, పాలకవర్గాలు అప్పనంగా కాజేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 11 పంచాయతీల్లో నిధులు దుర్వినియోగం అయినట్టు ఫిర్యాదులు అందాయి. అధికారులు విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నారు. ఇంకా మరికొన్ని గ్రామాల్లో నిధులను కాజేసినట్టు తెలుస్తోంది. జిల్లా స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉన్న అరకొర నిధులను పాలకవర్గాలు, అధికారులు కుమ్మక్కై దుర్వినియోగం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగినట్టు సమాచారం. గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను సర్పంచులు, కార్యదర్శులు దారి మళ్లిస్తున్నారు. కొన్ని చోట్ల కలిసి పంచుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిధుల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అనేక అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వాటిని నిగ్గు తేల్చేందుకు జిల్లా స్థాయిలో ఓ అధికారిని విచారణ అధికారిగా నియమించారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు

చీర్యాల, గోధుమకుంట, రాంపల్లి దాయర, కీసర గ్రామాలతో పాటు ఘట్‌కేసర్ మండలంలోని కాచివాణిసింగారం, ప్రతాప సింగారం, చౌదరిగూడ, కొర్రెముల, ఏదులాబాద్, అవుషాపూర్, అంకుషాపూర్ లలో అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు జోరుగా జరుగుతున్నాయి. విచారణ అధికారిగా నియమితులైన అధికారి ఇప్పటికే చీర్యాల గ్రామంలో రెండు లే అవుట్‌లలో 64 అక్రమ నిర్మాణాలను గుర్తించారు.

పంచాయతీల్లో అక్రమాలు

జిల్లాల్లోని కొన్ని గ్రామ పంచాయతీలు అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. గౌడవెల్లి, ఎల్లంపేట, కీసర, రాంపల్లి దాయర, అలియాబాద్, ఏదులాబాద్ తదితర గ్రామాల్లోని పంచాయతీల్లో జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనం. మునీరాబాద్ పంచాయతీ కార్యదర్శి డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో మునీరాబాద్ సర్పంచ్, ఉప సర్పంచ్ రాజీనామా చేయడం జిల్లాలో సంచలనం సృష్టించి ంది. గ్రామ కార్యదర్శి అక్రమ కట్టడాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, వారు తమ పదవులకు రాజీనామా పత్రాలను కలెక్టర్‌కు పంపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదుల వెల్లువ

జిల్లాలోని ఘట్‌కేసర్ మండలం, ప్రతాప సింగారం గ్రామంలో హెచ్‌ఎండీఏ లే అవుట్‌లోని సర్వే నెంబర్ 51, 166, 168, నుంచి 175 వరకు. 180-182 వరకు అక్రమ లే అవుట్‌లలో సర్వే నెంబర్లు 54, 55, 56, 284, 384లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, గ్రామానికి ఆయా వార్డుల సభ్యులు ఎంపీఓ, ఎంపీడీ ఓ, డీపీఓతో పాటు కలెక్టర్ వరకు ఫిర్యాదు చేశారు. నాలాను, రోడ్లను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, కన్వర్షేషన్ జోన్‌లో ఎలాంటి ఫీజు చెల్లించకుండా కట్టడాలు కొనసాగుతున్నాయని, గ్రామ కంఠం భూముల్లో కూడా డబ్బులు తీసుకుని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, గ్రామ సభల్లో నిలదీసినా లెక్కలు చూపడం లేదని, భవన నిర్మాణ అనుమతుల ద్వారా గ్రామానికి వచ్చే ఆదాయానికి కార్యదర్శి, సర్పంచ్ కుమ్మక్కై గండి కొడుతున్నారని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుదారులు దాదాపు 15 రోజులకు పైగా వరుసగా ఫిర్యాదు చేశారు.

ఏదులాబాద్‌లో అవకతవకలపై సీరియస్

ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామ పంచాయతీలో అవకతకవలు జరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, ఇందుకు కారకులైన గ్రామ సర్పంచ్, కార్యదర్శిపై వేటు వేశారు. సర్పంచ్‌ని తాత్కాళికంగా పదవి నుంచి తప్పించగా, సెక్రెటరీని విధుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ తొలగించారు. నకిలీ రసీదు బిల్లులతో రూ.17,25,502 డబ్బును పంచాయతీ ఖాతాలో జమ చేయనందున సెక్రెటరీని విధుల నుంచి తొలగించారు.

సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే బేతికి వినతి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లో గాంధీ నగర్‌లో సీసీ రోడ్డు వేయించాలని కాలనీవాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్‌రెడ్డికి ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని వెంటనే సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో గాంధీ నగర్, వాసులు గిరకబావి సురేఖ, కాప్రా డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సుడుగు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు గరిక సుధాకర్, బద్ధం భాస్కర్ రెడ్డి, లేతకుల రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, నరసింహ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

'గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం'



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్‌రెడ్డి రూ.50లక్షలతో చేపట్టిన గ్రంథాలయ ఆధునీకరణ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుకుల మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్ బండారి ఆంజనేయులు, బేతాళ నర్సింగరావు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్, నరేష్, రవి, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్‌లోని శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని మంగళవారం రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా దండు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ యాదవ్‌ల ను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం ప్రధాన సలహాదారు సందీప్ మాట్లాడుతూ... మిగతా కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామన్నారు. శ్రీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

'అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం'

నవతెలంగాణ-ఉప్పల్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ ఉప్పల్ నాయకులు జె. వెంకన్న అన్నారు. అంగన్వాడీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరడంతో వారికి సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శుక్ల, రామ, వసంత, నాగమణి, హరిప్రియ, ప్రేమలత, లలిత, ఉష, ధనలక్ష్మి, సంతోష్, వాణి, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM

I.A.458/2022 & I.A.394/2022 in O.S.278/2022

Between :

Smt. Venni Suri Ramulu & others ...Petitioners/Plaintiffs

And

Sri Yerra Narasingh @ Narsingha Rao and others ... Respondents/Defendants

NOTICE

To,

Respondent No.9:

Sri Bandha Murali Krishna, S/o. Haranadha Babu, Hindu, aged about 51 years, R/at. Plot No.G-3, Sai Charan Residency, Old Safai Guda, Secunderabad, Rangareddy District, Telangana State.

Please take notice that the above named petitioners/plaintiffs filed the above I.A's seeking to implead 10th respondent and temporary injunction respectively and in which though the notices were sent many a time to you through Court and R.P., but you have intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue notice through this paper publication. Therefore, please take notice that the above matter stands posted to **05-10-2023** for your appearance. You have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court. failing which the matter will be decided in your absence.

(As per the Orders of the Hon'ble Court)

V.S. PAVAN,
Advocate for Petitioners
Visakhapatnam. **Cell: 9848119594**

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM

O.S.278/2022

Between :

Smt. Venni Suri Ramulu & others ... Plaintiffs

And

Sri Yerra Narasingh @ Narsingha Rao and others ... Defendants

NOTICE

To,

Defendant No.9:

Sri Bandha Murali Krishna, S/o. Haranadha Babu, Hindu, aged about 51 years, R/at. Plot No.G-3, Sai Charan Residency, Old Safai Guda, Secunderabad, Rangareddy District, Telangana State.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించే పక్రియను జాప్యం చేయడం ద్వారా రిజర్వేషన్లను గత డెబ్బై ఐదు ఏండ్లుగా ఏక పక్షంగా దోచుకుంటున్న దోపిడీదారులకు బీజేపీ కొమ్ముకాస్తున్నదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పెట్టాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి చౌరస్తాలో ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి కేశపగా రాంచందర్ మాదిగ, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్ వినయ్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బీజేపీ ప్రస్తుతం సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉండి కుడా ఎందుకు పార్లమెంట్ లో బిల్లు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం ప్రధానమంత్రి వరంగల్ లో స్వయంగా హామీ ఇచ్చినా నేటికీ కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమని అన్నారు. రెండు రోజుల పాటు హైదరాబాద్ లో ఉన్న అమిత్ షా ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడకుండా వెళ్లిపోవడం మాదిగల హదయాన్ని తీవ్రంగా గాయపరిచిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేయడం జరిగితే బిజేపీ మీద మాదిగలు రాజకీయ తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. సీడబ్ల్యూసీలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేయకుండా కాంగ్రెస్ మరొకసారి మాదిగల పట్ల వ్యతిరేకతను చాటుకుందని అన్నారు. కేవలం మాదిగల ఓట్ల కోసం ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చారే తప్ప కాంగ్రెస్ నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. వ పార్లమెంట్లో మహిళ, బిసి రిజర్వేషన్ బిల్లుల మీద మాట్లాడాలని ఎంపీల చేత మాట్లాడిస్తున్న కేసీఆర్ ఎస్సీ వర్గీకరణను విస్మరించి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం తమ ఇండ్లకు రావద్దని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 20న(నేడు) డిల్లీలో మహాధర్నా జరుగుతుందని, 22 వరకు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్,కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 13వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ - 1లో మూడు నూతన వినాయక మండపాలను ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్ హాజరై ప్రారంభించారు. అనంతరం వివిధ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక పూజలలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



'అడ్డమీది కార్మికులు పేద వాళ్ళు కాదా ?'

ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూం ఇల్లు ఎందుకు ఇవ్వలేదు

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్ / జగద్గిరిగుట్ట

దరఖాస్తు చేసుకున్న వారందరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి అన్ని నియోజకవర్గాల్లో లక్షలాది మంది నుంచి వంద రూపాయల వసూలు చేసి దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం.. నేడు నియోజకవర్గానికి కేవలం 5000 మందికి ఇండ్లు ఇస్తామంటే మిగితావాళ్ళందరిని మోసం చేసినట్టేనని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. కావున డబుల్ బెడ్‌రూం ఇయ్యలేని పరిస్థితిలో కనీసం 60 గజాల స్థలమైన ఇవ్వాలని.. దాని కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట,షాపూర్ నగర్,శ్రీనివాస్ నగర్, ప్రగతినగర్,ఐడీపీఎల్ అడ్డాల వద్ద పనిచేస్తున్న వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు పేద ప్రజలని, వారికి స్వంత ఇండ్లు లేక కిరాయి కట్టుకుంటున్నారు. పని దొరకని రోజున పస్తులు ఉండే కార్మికులు ఇండ్లు పొందేందుకు సర్వ హక్కులు ఉన్న వారని కానీ వారికి ఎవరికీ డబల్ బెడ్రూం రాకపోవడం ఈ ప్రభుత్వానికి కార్మికులపై ఉన్న ప్రేమ తెలియచేస్తున్నదన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం,పార్టీ కార్యక్రమాల జయప్రదం కోసం భవన నిర్మాణ కార్మికుల దగ్గరకు వచ్చే అధికార పార్టీ నాయకులు వారికి ఇల్లు ఇప్పించడం కోసం అడగకపోవడం ఏంటని ప్రశ్నించారు. వారు వారి స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారని కావున కార్మికులు అలాంటి నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కబ్జాదారులకు పదుల ఎకరాలు అప్పనంగా అప్పచెప్పే అధికారులు, ప్రజాప్రతినిధులు పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించారని.. ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లు ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వమే 60 గజాల స్థలం ఇవ్వాలని డ్రమాండ్ చేశారు. రానున్న రోజులో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి స్థలం దక్కేంత వరకు పోరాటం చేస్తామని ,పోరాటాలకు ప్రజలు కూడా సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, మండల కోశాధికారి సదానంద్,సీపీఐ నాయకులు శ్రీనివాస్, సాయిలు,ప్రభాకర్, భవన నిర్మాణ కార్మికులు యూసుఫ్, రాకేష్, హనుమంతు, పాపయ్య, కుమార్,వెంకటేశ్వర రావు, మల్లమ్మ,సుక్కు, విమల చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



హామీలు నెరవేరుస్తాం

నవతెలంగాణ-కూకట్ పల్లి

సోనియా గాంధీ హాజరైన విజయభేరీ సభలో విడుదల చేసిన హామీలు నెరవేరుస్తామని రాజ్య సభ సభ్యులు పీఎల్ పునియా, గొట్టి ముక్కల వెంగళ్ రావు అన్నారు. విజయభేరీ విజయవంతంపై కూకట్‌పల్లి నియోజకవర్గంలో గొట్టిముక్కల వెంగల్ రావు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పీఎల్ పునియా మాట్లాడుతూ సోనియా గాంధీ విడుదల చేసిన ఆరు పథకాల గురించి వివరించారు. గొట్టిముక్కల వెంగళ్‌రావు , టీపీసీసీ సభ్యులు సత్యం శ్రీరంగంలు మాట్లాడుతూ విజయభేరీ సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటుగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ సైతం దక్కదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ భారీ మెజార్టీ తో గెలవబోతుందని తెలిపారు. కార్యక్రమంలో బీ బ్లాక్ అద్యక్షుడు రాఘవేందర్, నాగి రెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ అద్యక్షుడు మేకల రమేష్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రత్యేక పార్లమెం ట్ సమావేశాల్లో ప్రతిష్టా త్మకమైన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టడాన్ని స్వాగతిస్తూ మంగళవారం బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సంబరాలలో వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు సుశీల ఎస్సీ మోర్చా నేత చైతన్య సీనియర్ మహిళ జయమ్మ పాల్గొని ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాకాయలు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. జాతీయ ఉపా ధ్యక్షురాలు డీకే అరుణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శతి, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ,పెద్ద ఎత్తున మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్



పెండింగ్ పనులపై మేయర్ సమావేశం

నవతెలంగాణ -దుండిగల్

నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ రామకష్ణతో కలిసి ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు సిబ్బందితో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు, మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ పనులు, అదే విధంగా ఆయా డివిజన్ పరిధిలో చెత్త శుభ్రం, కొన్ని డ్రయినేజ్ నాలాల పై మూతలు ఏర్పాటు,ప్లాస్టిక్ కవర్లు వాడకం తగ్గుదల, నిషేధం,రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, బస్తీల రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, పలు నిర్మాణ అభివద్ధి పనులు వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, సుబ్బారావు, మేకల వెంకటేష్,బాలాజీ నాయక్, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి 1వ వార్డు ప్రణీత్ ఆంటిలియాలో శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయం పనులకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.పి వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళల అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, కోలన్ వీరేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సతీష్, ఆలయ కమిటీ సురేష్, భారతి, వాణి, సతీష్, అబ్బరాజు, వంశీ, కరుణాకర్ , స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, ప్రదీప్, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



వాడ వాడలో వేదికో బొజ్జ అనేక రూపాలు మహా విఘ్నేశ్వరున్ని విగ్రహాలు, గణపయ్య మండపాలు కొలువు దిరాయి. ఈ క్రమంలో పటాన్‌చెరు పట్టణంలోని గౌతంనగర్ కాలనీలోని వినాయక మండపాల వద్ద శ్రీ విఘ్నేశ్వర స్వామికి బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొల్లోల సుజాత దంపతుల అధ్వర్యంలో కుటుంబంతో సహా ప్రథమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో నాగసాని జగ్దీష్ ముదిరాజ్, రాకేష్, వేణు, చిట్ల కార్తిక్, మనిరజ్, వినోద్ ముదిరాజ్, రూపేష్, చిట్ల కుందన్ ముదిరాజ్, రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రమాదాలను అరికట్టడంలో జీహెచ్ఎంసీ విఫలం

- సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



నవతెలంగాణ-బాలానగర్

ప్రమాదలను అరికట్టడంలో జీహెచ్ఎంసీ విఫల మైందని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బస్తీ మెయిన్ రోడ్డులో జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికురాలు ఓం సాయిరాం గ్రూపులో పనిచేస్తున్న వెంకన్న భార్య స్వరూప(38) గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మతిచెందింది. సమాచారం తెలుసుకున్న ఆయన సంఘటన స్థలానికి చేరుకుని వివ రాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరచుగా పారిశుధ్య కార్మికులు వాహన ప్రమాదాలకు గురి కావల్సిన పరిస్థితిని జీహెచ్ఎంసీ అధికారులు తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇద్దరు, ముగ్గురు కలసి పని చేసేవాళ్లు ఇప్పుడు అలా కాకుండా ఒక్కొక్కరిని 500 మీటర్ల దూరంలో పని చేసుకునేలా అధికారులు పనులు కేటాయించడంతో జీహెచ్ఎంసి కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ముగ్గురు కలిసి పనిచేసే సమయంలో మెయిన్ రోడ్డు పైన ఒకరు వాహనాలు చూస్తూ మరొకరు రోడ్లపై ఉన్న చెత్తను తొలగించేవారు కాగా ప్రస్తుతం ఒక్కొక్కరిని పనిచేసేలా చేయడంతో కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. వెంటనే ఇద్దరిద్దరితో మెయిన్ రోడ్లపై చెత్తను తొలగించే విధంగా చూడాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన స్వరూప కుటుంబానికి జీహెచ్ఎంసీ, ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రూ.15 లక్షలు ఇవ్వాలని, వారి కుటుంబంలో విద్యార్హతను బట్టి జీహెచ్ఎంసీలో ఉద్యోగం కల్పించాలని, అంత్యక్రియల ఖర్చులకు మరో లక్ష రూపాయలు అందజేసి ప్రమాదానికి బాధ్యులైన వాహన దారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కూకట్ పల్లి కమిషనర్ సిహెచ్ కష్ణయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన కమిషనర్ తప్పకుండా తమ డిమాండ్లను పరిష్కరించే విధంగా చర్చిస్తామని వారి కుటుంబంలో ఒకరికి తప్పకుండా ఉద్యోగ అవకాశం కల్పించి, అంత్యక్రియలకు రూ.50 వేలు అందజేసినట్టు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని క్రిష్టియన్ మైనార్టీల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సహవాసము (సమావేశం) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రానున్న ఎన్నికలో వివేకానంద్ కే ఓటు వేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారినుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాలకు కులాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత గౌరవం కల్పిస్తున్నారని.. క్రైస్తవుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు ఎటువంటి సహాయ సహకరాలకైనా ముందుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్, జి. అశోక్, చిన్న చౌదరి, తిరుపతి, కుత్బుల్లాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ గోడి శేఖర్, ప్రెసిడెంట్ కె. జాన్ క్రీస్తు దాస్, సెక్రటరీ పి సిమోన్ రాజు, కౌశదీకరి సి ,ఎహ్. థామస్, వైస్ ప్రెసిడెంట్ ఏ.ఎస్. పాల్, జాయింట్ సెక్రటరీ పి. డేవిడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డి. వీరయ్య, పి. సంజీవ్, అర్గనైజింగ్ సెక్రటరీ జి. రాజశేఖర్ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా స్థానిక సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

స్థానిక సమస్య లను దశల వారీగా పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆయన మచ్చ బొల్లారం(133) డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శివ టెంపుల్ ఎదురుగా ఉన్న పెద్ద బండ తొలగిం చుటకు తన వంతుగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయంగా సంబంధించిన చెక్కును కాలనీ వాసులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు,బలవంత్ రేడి శ్రీ శైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్థానికు లు డీఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు



కేసీఆర్ కుటుంబ పాలన నుంచి తెలంగాణను కాపాడుకుంటాం

- తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు కె ఎస్ అళగిరి

నవతెలంగాణ-మల్కాజిగిరి

తెలంగాణా రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబ పాలన నుంచి కాపాడుకోవాలని అందుకు కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను సమీకరించాలని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు, శాసన సభ్యులు కె.ఎస్ అళగిరి అన్నారు. కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీదర్‌తో కలిసి మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్రజాస్వామిక పద్ధతిలో కేవలం కేసీఆర్ కుటుంబం పాలిస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది అన్నారు. సోనియా గాంధీ విజయభేరి సభలో 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజలకు పథకాలను వివరించి వారి చేత గ్యారెంటీ కార్డ్‌లను తీసుకునేలా చేయాలని తెలిపారు. ఈ ఆరు గ్యారెంటీ కార్డు పథకాలే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వస్తాయని ఇలాంటి గొప్ప పథకాలు గతంలో ఎప్పుడూ ఎక్కడా లేవని చెప్పారు. ప్రజలకు గ్యారెంటీ పథకాలను వివరించడం మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



విద్యార్థినీలు అన్ని రంగాలలో రాణించాలి

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని బీవీఆర్ఐటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం 8వ పట్టభద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ విశ్వ విద్యాలయం, వరంగల్ ఉప కులపతి ప్రొఫెసర్ దీపక్ గార్గ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు వినూత్నంగా ఆలోచించాలని, తన జీవితంలో కొన్ని అంశాలను ఉదాహరించారు. అన్ని రంగాలలో మహిళలు రాణించాలని పేర్కొన్నారు. సాంకేతికత ఎప్పుడు మారుతుంటుందని, ప్రస్తుతం కత్రిమ మేధస్సు ను అన్ని రంగాలు ఆహ్వానించనున్నాయని తెలిపారు. చదువులో అత్యుత్తమ ప్రదర్శించిన విద్యార్థినులకు బంగారు పతకాలు అందించారు. చదువుతో పాటు విభిన్నముగా రాణించినవారికి యంగ్ ప్రామిసింగ్ అవార్డు అందచేశారు. ప్రాంగణ నియామకాలలో ఎక్కువ వేతనం పొందిన వారిని అభినందిచారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 విద్యార్థినులకు పట్టాలను అందజేశారు. అనంతరం కళాశాల చైర్మెన్ కె వి విష్ణు రాజు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినులు విభిన్నముగా అన్ని రంగాలలో రాణించారని తెలిపారు. ఓర్పు చాలా అవసరమని, జీవితం లో విజేయనికి ఓర్పు అనేక విధాలుగా దోహద పడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా కె వి ఎన్ సునీత మాట్లాడుతూ పట్టభద్రులు అవుతున్న విద్యార్థుల ప్రాంగణ నియామకాలు, చదువులో వారు సాధించిన విజయాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో తల్లి దండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

ఇండ్ల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ పరిధిలో జరగబోయే రెండో విడత డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పరిశీలించారు. మేడ్చల్ - మల్కాజిగిరి ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మెన్ మన్నే రాజు, కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్, బీఆర్ఎస్ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మెన్ నాల్తూరి కష్ణ, సీనియర్ నాయకులు జక్కుల శ్రీనివాస్, బండారి మహేష్, సంపత్ మాధవ్ రెడ్డి, భీమ్ సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

న్యాక్‌లో ఎస్సీ, బీసీ-సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని న్యాక్ డైరెక్టర్ శాంతి శ్రీ మంగళవారం తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్)లో ఎస్సీ, బీసీ-సీ వర్గానికి చెందిన బీ.ఇ. లేదా బీ.టెక్ సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం 3 నెలల ప్లేస్‌మెంట్ లింక్‌డ్ ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రామ్‌ను ఎస్సీ కార్పొరేషన్ అధ్వర్యంలో ఉచిత శిక్షణ, భోజన వసతిని కల్పిస్తున్నామన్నారు. 100శాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తున్నామన్నారు. శిక్షణలో చేరడానికి ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం ట్రైనింగ్ కోఆర్డినేటర్ వీ.భార్గవ చారీ(ఫోన్ నెంబర్ 7097114947)నిగానీ లేదా బీ.వినోద్ నాయక్ (ఫోన్ నెంబర్ 8309758627)ను గానీ సంప్రదించాలని తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాడవాడలా కొలువైన గణనాథుడు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడలా గణనాథుడు పూజలు అందుకున్నారు. పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద రాజకీయ ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో... నందానగర్ లో స్థానిక కమిటీ సభ్యులు కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో స్థానిక కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ పాల్గొనగా కమిటీ సభ్యులు సన్మానించారు. విజయనగర్ కాలనీలో స్థానిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద నూతన సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మొహమ్మద్ రియాజ్ ,మల్లం శ్రీనివాస్ గౌడ్, లతోపాటు సభ్యులు, మహిళలు, పాల్గొని పూజలు నిర్వహించారు.. గాంధీనగర్ ప్రాంతంలో స్థానిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూజల్లో కమిటీ సభ్యులు స్థానికులు పూజలో పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి చివరి బస్ స్టాప్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు వద్ద యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : వినాయక చవితి పర్వదినాన్ని అల్వాల్ సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలో గణనాథులు కొలువు దీరారు. విభిన్న ఆకారాలతో,



విద్యుత్ కాంతుల మధ్య వినాయకుల మండపాల డెకరేషన్ అందర్నీ కనువిందు చేస్తున్నాయి. వినాయక విగ్రహాలను ప్రతిమల రూపాలు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. వాడ వాడల కొలువుదీరిన వినాయకులను స్థానికులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. పలువురు మండపాలను దర్శించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



విజయనగర్ కాలనీలో గణనాథుడు వద్ద పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు



గాంధీనగర్ లో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు



జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లోని గణనాథుడు వద్ద పూజలో పాల్గొన్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు



వినాయక చవితి పండుగ పురస్కరించుకొని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ తమ నివాసంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, ప్రజలకు జేటీసీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



ముషీరాబాద్‌లోని రాంనగర్ డివిజన్ పరిధిలో వినాయక చవితి పురస్కరించుకొని చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్ ముదిరాజ్ తొలిపూజ నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

స్పష్టమైన ఓటరు జాబితాకు బూత్ స్థాయిలోనే సవరణ చేయాలి

- రోల్ అబ్జర్వర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్

నవతెలంగాణ-సిటీబ్యూరో



బూత్ స్థాయిలో ఓటరు జాబితాలో తప్పుల సవరణ చేసినప్పుడే స్పష్టమైన ఓటరు జాబితాను తయారు చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఓటరు జాబితా (రోల్ అబ్జర్వర్) పరిశీలకులు డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ అన్నారు. రెండవ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఇటీవల ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలనే ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సూచనలు, సలహాలు తీసుకొనుటకు జీహెచ్‌ఎంసీ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎమ్మెల్యేలతో మంగళవారం రోల్ అబ్జర్వర్ అధ్యక్షతన జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. రోల్ అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారితో పాటు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లను కూడా నియమించుకోవడం వలన క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం మూలంగా ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పోతాయని తెలిపారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ జిల్లాలోని కొన్ని నియోజ కవర్గాల్లో ఓటరు జాబితా పరిశీలన నేపథ్యంలోకొన్ని రాజకీయ పార్టీలూ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమిచూ కోలేదని బూత్ లెవెల్ అధికారితోపాటు ఏజెంట్ కలిసి ఇంటింటికి తిరిగి ఓటరు జాబితాలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తేనే స్పష్టమైన ఓటరు జాబితా తయార వుతుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... ఓటరు జాబితాపై ఫిర్యాదులు వచ్చినప్పుడు ఇంటింటికి తిరిగి పరిశీలన చేసి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్ ఓను రోల్ ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఇంటింటికి బీ.ఎల్.ఓలు మరోసారి ఇంటింటికీ తిరుగుతున్నారని, ఓటరు జాబితాలో తప్పుల సవరణ చేస్తున్నారని తెలిపారు. తుది ఓటరు జాబితా ఎన్నికల నోటిఫికేషన్‌లో చివరి నామినేషన్ వరకు తీసుకుంటామని చివరి నామినేషన్ తేది కంటే 10 రోజుల ముందు వరకు నమోదు అయిన అన్ని దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ మార్పులపై నియోజకవర్గ పరిధిలో ప్రతి బుధవారం జరిగే పొలిటికల్ పార్టీ సమావేశంలో చర్చించాలని కోరారు. ఎమ్మెల్యేలు ఎం.ఐ.ఎం పార్టీ నుండి మలక్ పేట్ కార్వాన్ నియోజ కవర్గాల నుండి అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కౌసర్ మోయినుద్దీన్, బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీ.జే.పీ. నుండి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, బీ.ఎస్.పీ ప్రతినిధి రుద్రవరం సునీల్, బీజేపీ ప్రతినిధులు పొన్నం వెంకటరమణ, అజయ్ కుమార్, భరత్వాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు ప్రకాష్ సింగ్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నిరంజన్, రాజేష్ కుమార్, సీపీఐ(ఎం) ప్రతినిధి శ్రీనివాస రావు, బీఆర్ఎస్ ప్రతినిధులు భరత్ రెడ్డి, కార్తిక్ రెడ్డి, ఏ.ఐ.ఎం.ఐ.ఎం ప్రతినిధి మహ్మద్ ముస్తాక్ అహ్మద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కమిషనర్ శంకరయ్య, కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి మధూకర్ నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఆర్.ఓ లు, ఇ.ఆర్.ఓలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రమే నా కుటుంబం వారి సమస్యల పరిష్కారామే ప్రథమ కర్తవ్యం

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

'పేదలకు అండగా ఉంటూ సేవలు విస్తృతం చేస్తాం'



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేదల నివాసిత ప్రాంతాలలో స్వచ్ఛంద సేవలతో పాటు వైద్య సేవలు విస్తతం చేస్తామని లాం్రమా సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షులు లాం్రమా అహ్మద్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్‌లోని ఆర్.ఎన్. సి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ రమేష్ బందంతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవసేవయే మాధవసేవ అనే నానుడితో లాం్రమా సోషల్ సర్వీస్ సంస్థ గత కొన్నేండ్ల క్రితం స్థాపించి పేద విద్యార్థులకు, పేద ప్రజలకు పలు రకాలుగా సేవలు అందించడంతో పాటు రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య సేవలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. కరోనా విపత్కర సమయంలో, ప్రస్తుతం పేదలకు నిత్యవసర సరుకులతో పాటు మహిళలకు కుట్టు మిషన్లు, కార్మికులకు ఆరోగ్య భీమా వంటి వసతులు కల్పిస్తూ తోచినంతలో ఆర్థిక చేయూతనందించి బాసటగా నిలుస్తున్నామని తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఆర్.ఎన్. సి. ఆస్పత్రిలో తక్కువ ఫీజులతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా తాము కషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కూడా పలు ప్రాంతాలలో సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవలు విస్తతం చేస్తారని తెలిపారు. ఆర్.ఎన్. సి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ లాం్రమ సోషల్ సర్వీస్ నేతత్వంలో తమ ఆర్. ఎన్. సి. ఆస్పత్రి సౌజన్యంతో పేద మధ్యతరగతి ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందజేస్తామని తెలిపారు. అనంతరం సంస్థ చైర్మెన్ లాం్రమా అహ్మద్, సభ్యులు, ఆస్పత్రి వైద్య బందం పరస్పరం సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి, డాక్టర్ సంతోష్, హెచ్.ఆర్ విభాగం ప్రతినిధి శ్రీనివాస్, సంస్థ సభ్యులు సల్మాన్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే అభివృద్ధి జరుగుతోందని చెప్పుకోవడం అన్యాయం'

నవతెలంగాణ-బాలానగర్



అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో వాటర్ కనెక్షన్ల పేరుతో అక్రమంగా రూ.2000 వసూలు చేస్తున్నారన్న విషయం తెలుసుకుని టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం కాలనీ సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. వారి దగ్గర వసూలు చేసిన డబ్బుల్ని తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సఫ్దర్‌నగర్ కాలనీలో సుమారుగా 500 ఇండ్ల వరకు ఉన్నాయని, ఈ ఇండ్లకు గాను నాలుగు ఇంచుల పైప్ లైన్ ఉండగా ప్రస్తుతం ఆరు ఇంచుల పైప్ లైన్‌ను వేయడానికి ఒక్కో ఇంటికి రూ.2 వేల చొప్పున వసూలు చేస్తూ ఎమ్మెల్యే అభివృద్ధితో జరుగు తుందని చెప్పుకోవడం అన్యాయమన్నారు. గతంలో నాలుగు ఇంచుల పైప్ లైన్ కి రూ.10000 వేలు వసూలు చేసారని, ఇప్పుడు ఉచితంగా ఇవ్వాల్సిన కనెక్షన్ కి రూ.2000 వసూలు చేస్తున్నారు. ఇలా 500 ఇండ్లకు పది లక్షల రూపాయలు ఒక్క కాలనీలో వసూలు చేస్తే స్థానిక ఎమ్మెల్యే డివిజన్ మొత్తం ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్లు ఇస్తామన్న కేసీఆర్ వాగ్దానం ఏమైందని, ఎందుకు పేద వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరించారు. బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, ఇలియాస్, నయీమ్, ప్రకాష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, అక్బర్, నలీం, మోయినుద్దీన్, చోట మోయిజ్, హైదర్, అద్దు, అజ్జు భాయ్, బాసిత్, మహమ్మద్ భాయ్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన కులాల అభివృద్ధికి సహకరిస్తోన్న ప్రభుత్వం



● పంచాయతీ రాజ్ శాఖ

మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు సముచిత స్థానం కల్పించి అందరికి సమాన అవకాశాలు కల్పిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుడగ జంగాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మహాసభ రవీంద్రభారతి లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని లాంఛనం గా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుడగ జంగాల హక్కులను గుర్తించి వారిని ఉన్నతి కి కృషి చేస్తున్నది ముఖ్య మంత్రి కేసీఆర్ అని,అందరూ మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. బుడగ జంగాలను కాపాడుకునే బాధ్యత తమదేనన్నారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఎక్సైజ్ పర్యటన శాఖ మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బుడగ జంగాల జనాభా ప్రతిపదికన చట్టసభల్లో అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సి ఉపకులాల్లో రాష్ట్రంలో బేడ బుడ్గ జంగాలు వెనకబడిఉన్నారని తెలిపారు. ఐక్యమత్యంతో హక్కులను సాధించుకోవాలన్నారు. బేడ బుడ్గ జంగాల నాయకులు కోరిన న్యాయమైన డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బేడ బుడ్గ జంగాల చైతన్య వేదిక ఆల్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. ఆర్.వెంకటేశం, టిజెఏసి ప్రెసిడెంట్ తూర్పాటి జగదీశ్వర్ , కత్తి మల్లయ్య, కోడిగంటి నర్సింహ్మ, సిరిగిరి మన్యం, చింతల గిరి పాల్గొన్నారు.



మెరుగైన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్తున్నాం

● కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అల్లాపూర్ డివిజన్ లోని బస్తీలలో, కాలనీలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్తున్నామని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్లో రూ.34 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో అల్లాపూర్ డివిజన్లోని అన్ని బస్తీలలో అధునాతన మౌలిక వసతులతో కూడుకున్న అభివృద్ధిని చేసుకోగలుగుతున్నామన్నారు. అల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కొరకై అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. సంజీవరెడ్డి, కాశీనాథ్ చారి, పాల్గొన్నారు.

స్మశాన వాటికలను సుందరవనంగా తీర్చిదిద్దుతాం

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

స్మశాన వాటికలలో సకల సదుపాయాలతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దుతామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ స్మశాన వాటికలో జరుగుతున్న సుందరీకరణ, అభివృద్ధి నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్ , కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు.కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ రాం నరేష్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని కార్పొరేటర్ అధికారులకు తెలియచేశారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఈ స్మశాన వాటికలో అంత్యక్రియల ప్లాట్ ఫారం, అడ్మినిస్ట్రేషన్ భవనం, అంతర్గత రోడ్లు, టాయిలెట్లు, వాటర్ ఫౌంటైన్, స్నానాల గదులు, మనిషి జీవిత చరిత్ర సైకిల్ (మనిషి పుట్టుక నుండి మరణించే వరకు తెలిపే జీవిత చక్రం ను చిత్రాల తో కూడిన గోడను , స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం కలిపించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్ స్పెక్టర్ మహాదేవ్, కాలనీ వాసులు నక్క శ్రీనివాస్, వెంకటయ్య యాదవ్, సింధం శ్రీకాంత్, చంద్రయ్య, కృష్ణారెడ్డి, ఎల్లస్వామి, హబీబ్, ఖలీమ్, రఘు, నరేందర్ రెడ్డి, రాంబాబు, మాధవ్, నిరంజన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల ఆచార, సంప్రదాయాలు గౌరవిస్తాం

- నగరంలో ఈసారి 90వేల విగ్రహాల ఏర్పాటు
- అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ఏర్పాట్లు చేస్తూ.. అన్ని వర్గాల ప్రజల ఆచారాలు సంప్రదాయాలను గౌరవిస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై నెక్లెస్ రోడ్‌లోని పీపుల్ ప్లాజాలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, ఈవిడిమ్ చంద్రకాంత్ రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈసారి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రతి సంవత్సరం కంటే ఈసారి 25 శాతం ఎక్కువ విగ్రహాలు ప్రతిష్టించారని, దానికి తగినట్లుగా నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాటు జరగకుండా విజయవంతం చేయాలన్నారు. దేశంలోనే హైదరాబాద్‌లో బ్రహ్మాండంగా భారీ ఎత్తున నిమజ్జన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. నిమజ్జనం కోసం అవసరమైనన్ని క్రేన్లు ఏర్పాట్లు చేస్తామని, ఒత్తిడి లేకుండా చాలాచోట్ల బేబీ పాండ్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శాంతి భద్రతలు నిర్వహించనున్నామని, అందుకు కావాల్సిన అదనపు బలగాలను ఇతర జిల్లాల నుంచి తెప్పించుకొని విధులు పకడ్బందీగా నిర్వహిస్తారన్నారు. ఈనెల 28న గణేష్ నిమజ్జనం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖ, జలమండలి అధికారులు తదతరులు పాల్గొన్నారు.

దమ్మున్న దర్శకుడు కోదండరామి రెడ్డి



కేంద్ర పూర్వ మంత్రి టే.సుబ్బిరామిరెడ్డి

నవతెలంగాణ-కల్చరల్

ఆయన దర్శకత్వం వహించిన సినిమాలు ఎన్ని విజయం సాధించినా నిరాడంబరత, స్వచ్ఛత కల కోదండరామి రెడ్డి దమ్మున్న దర్శకుడు అని కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ టీ.సుబ్బిరామిరెడ్డి. ప్రశంసించారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ అమెరికా గాయని శారద ఆకునూరి ల నిర్వహణ లో ఏ.కిడంసరామి రెడ్డి సినీ జీవిత స్వర్ణ వుట్సవ వేడుక వైభవం గా జరిగింది. ముఖ్య అతిథిగా సుబ్బిరామి రెడ్డి పాల్గొని కోదండ రామ రెడ్డి ని సత్కరించి మాట్లాడారు. సినీ రంగం లో మహా మహా దర్శకులు ఎందరో ఉన్నారని కానీ వారి విజయ వంత కాలం తక్కువే నన్నారు. కానీ కోదండ రామి రెడ్డి దర్శకత్వం వహించిన 90 సినిమాలలో 90 శాతం విజయవంతం ఇనాయని వివ రించారు. అక్కినేని నాగేశ్వరరావు ను గుర్తు చేసుకుంటూ ఆయనతో స్నేహం అరవై సంవత్సరాలని ఆయన పోయినా తనకు తరచూ కలలో వస్తారని గుర్తు చేసుకున్నారు. అధ్యక్షత వహించిన దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ చిరంజీవి కి పలు హిట్ చిత్రాలను ఇచ్చిన దర్శకుడు కోదండరామి రెడ్డి అనీ ఆయన చిత్రాలలో పాటలు మనస్సుకు హత్తుకొంటాయని తెలిపారు.పలువురు దర్శకులు బి.గోపాల్, రాసి నరసింహారావు, గోపాల రెడ్డి,నటులు శుభలేఖ సుధాకర్, రోజా రమణి, కిమ్స్ బొల్లి నేని కృష్ణయ్య, ఎన్.అర్. ఐ లు రవి కొండబోలు, ప్రసాద్ తోటకూర, మురళి వెన్నాం తదితరులు శాలువా లతో కోదండ రాంరెడ్డిని సత్కరించారు. వంశీ రామ రాజు స్వాగతం పలికిన కార్యక్రమానికు తొలుత శారద బృందం పాడిన కోదండ రాము రెడ్డి చిత్రాల పాటలకు నేపథ్యం కోదంరామిరెడ్డి వివరించటం ప్రేక్షకులను ఆసక్తి రేపింది



జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

నవ తెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్, జిల్లా స్థాయి సలహా కమిటీ మేడ్చల్ జిల్లా చైర్మెన్‌లు అల్ట్రా సోనోగ్రఫీ కేంద్రాలు, జెనెటిక్ కౌన్సెలింగ్ కేంద్రాలు, జెనెటిక్ లేబొరేటరీలు, ఇమేజింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న సంస్థల ఆమోదం కోసం కలెక్టరేట్ లోని డి ఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ లో సమావేశమైంది. చట్టం కింద ఉన్న కేంద్రాలు, ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణ కోసం, పిసి అండ్ పిఎన్డిటి చట్టం ఖచ్చితమైన అమలు కోసం కార్యాచరణ ప్రణాళికను చర్చించారు. ఈ సందర్భంగా పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ సమయంలోనైనా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఆకస్మిక తనికీలు ఉంటాయని, ఎవరైనా పిండం లింగాన్ని బహిర్గతం చేసినందుకు దోషులుగా తేలితే పోలీస్, న్యాయశాఖ సహకారంతో చట్టపరమైన ఆస్పత్రులు, క్లినిక్‌లను సీజ్ చేయడం వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకబోము అని తెలిపారు. అతి త్వరలో కలెక్టర్ అధ్యక్షతన, వైద్య, ఆరోగ్య శాఖ, ప్రభుత్వ ప్రయివేటు రెండింటిలోని రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులందరితో జిల్లా స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కమిటీ సభ్యుల నుండి ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (ప్రోహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలక్షన్) చట్టం 1994, రూల్స్ 1996 సమర్థవంతమైన అమలు కోసం వారి విలువైన సలహాలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సభ్యురాలు డాక్టర్ స్వర్ణలత, గైనకాలజిస్ట్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శిశు వైద్యులు, డాక్టర్ స్వర్ణలత, జన్యు శాస్త్రవేత్త, అంజయ్య, డిప్యూటీ జిల్లా విస్తరణ మీడియా అధికారి, సభ్యుడు పాల్గొన్నారు.



11వ రోజుకు చేరిన కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అన్ని రకాల అర్హతలతో కూడి ఉన్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ చేయకుండా రెగ్యులర్ అధ్యాపకులు అడ్డుపడుతున్నారని టీ-ఆక్టా కన్వీనర్ రాజేష్ ఖన్నా ఆరోపించారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం 11వ రోజు జేఎన్టీయూహెచ్ హెడ్ క్వార్టర్స్ , అనుబంధ కళాశాలల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్పందన బ్లాక్ దగ్గరకు చేరిన అధ్యాపకులు వివిధ రకాల అభ్యర్థనలతో కూడిన రెగ్యులరైజేషన్ చేయాలనే నినాదాలును చేస్తూ పెద్ద పెట్టున నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు జేఎన్టీయూహెచ్ ఎపీ (సీ) అధ్యక్షులు డా. శ్రీనివాస్ రెడ్డి, టీ-ఆక్టా, డా. దశరథం లు పాల్గొని మాట్లాడుతూ కొంతమంది కేసులు వేస్తామని అంటున్నారని, రెగ్యులరైజేషన్ ఉద్యమంలో పాల్గొనకుండా వాట్సాప్ గ్రూపుల నుండి లెఫ్ట్ అవ్వమంటున్నారని, ఒకవేళ ఎటువంటి నిరసన చేసినా విసి , రిజిస్ట్రార్లకు నివేదికలు పంపిస్తామన్నారని... అసలు మీరు ఎట్లా రెగ్యులరైజ్ అవతారో చూస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. తాము రెగ్యులరైజ్ అవ్వడం వల్ల యూనివర్సిటీ కి ఫ్యాకల్టీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చి, విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందుబాటులోకి వస్తుందని, అయితే ఎక్కడ ఇపుడున్న రెగ్యులర్ ఫ్యాకల్టీకి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలు ఎఫ్ఎఫ్సీలు, విఐవిఎలు, బీఓఎస్లు, పీఎపీఈఆర్ సెట్టింగులు, ఇన్స్పెక్షన్లు, తదితర రూట్ ఆఫీసర్ లాంటి, అడిషనల్ పోస్టులు ఎక్కడ పోతాయో అని ..కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ రెగ్యులరైజేషన్ ని అడ్డుకుంటున్నారన్నారు. జేఎన్ టీయూహెచ్ జగిత్యాల కాలేజీకి చెందిన హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, ప్రొఫెసర్స్, సుల్తాన్ పూర్ కాలేజీ ప్రిన్సిపాల్, మంథనిలో ఉన్న ఒక ఫ్యాకల్టీ, హైదరాబాద్ జేఎన్టీయూహెచ్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న కొద్దీ మంది డైరెక్టర్లు, ప్రొ ఫెసర్స్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ లు ఒక పక్క ప్రభుత్వం కి, ఉన్నత విద్యామండలికి, విద్యా శాఖ మంత్రికి, ఇతర మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, ప్రిన్సిపల్ సెక్రెటరీ హయ్యర్ ఎడ్యుకేషన్ కి ఒక పక్క మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని పాజిటివ్ నివేదికలు పంపిస్తుంటే జేఎన్టీయూహెచ్ లో కొత్తగా వచ్చిన ఇంజనీరింగ్ కాలేజీలను పటిష్టపర్చలని ప్రయత్నాలు చేస్తుంటే ఇటువంటి కొంతమంది కుహనా ప్రొఫెసర్స్, ప్రిన్సిపాల్స్, హెచ్ఓడిల వల్ల మొత్తం వ్యవస్థ కే నష్టం చేకూరేలా ఉందని ఈ పద్ధతి మార్చుకోకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, రంజిత్, నరేష్,రాజేష్, నరేష్ యాదవ్, అశోక్, మానస, సంపత్, నరేందర్, రవికుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

గర్వపడుతున్న జీఎస్ఐ ఉద్యోగులు : డైరెక్టర్ జనరల్ జనార్దన్ ప్రసాద్



నవతెలంగాణ- నాగోల్

జీఎస్ఐ లాంటి గొప్ప సంస్థలో భాగమైనందుకు సంస్థలోని ఉద్యోగులు గర్వపడుతున్నారని జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ జనార్దన్ ప్రసాద్ అన్నారు. నాగోలు డివిజన్ బండ్లగూడలోని భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ కార్యాలయంలో మంగళవారం 47వ బ్యాచ్ జియాలజిస్టు, 14వ బ్యాచ్ జియో ఫిజిక్స్, 18వ బ్యాచ్ కెమిస్ట్ శాస్త్రవేత్తలకు ఓరియంటేషన్ కోర్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం డైరెక్టర్ జనరల్ జనార్ధన ప్రసాద్, అదనపు డైరెక్టర్ జనరల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మాత్యు జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఇతర అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్ఐ అత్యుత్తమ జియో సైన్స్ ఆర్గనైజేషన్ అని..వివిధ జియో సైన్స్, డోమైన్లో లో అద్భుతమైన అధికారుల బృందం, అదే విధంగా లోతైన అత్యుత్తమ పరిజ్ఞానం కలిగి ఉందని ప్రశంసించారు. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పోస్టింగ్ లేదా బదిలీ ద్వారా దేశానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ట్రైనీ ఉద్యోగులకు సూచించారు.

అదనపు డైరెక్టర్ జనరల్ సిహెచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ శిక్షణను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ట్రైనింగ్ ఉద్యోగులను కోరారు. శిక్షణలో భాగంగా ఫీల్డ్ ఏరియాలో, లైవ్ ప్రాజెక్టుల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగానికి సంబంధించిన ప్రాక్టికల్ అంశాలను నేర్చుకోవచ్చని వివరించారు. ఏడి జి డాక్టర్ మాత్యూ జోసెఫ్..172 సంవత్సరాల వారసత్వం కలిగిన జీఎస్ఐ కుటుంబంలోకి నూతనంగా నియమితులైన ఉద్యోగులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన కంబైన్డ్ జియోసైంటిస్ట్ పరీక్ష ద్వారా 127 మంది భూ విజ్ఞాన శాస్త్రవేత్తలలో 81 మంది జియాల జిస్టులు, 26 మంది జియో ఫీజిస్టులు, 20 మంది కెమిస్టుగా ఎంపికై శిక్షణ తీసుకుంటున్నట్లు జీఎస్ఐ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ గంజి మల్లేష్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదరగుల్ గ్రామంలో చేపట్టిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి..రూ.2 లక్షలను మంగళవారం ఆలయ కమిటీ కోశాధికారి బిక్షపతి గౌడ్, సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు కె.జంగయ్య, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోరు వేయించిన అందెల



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరాంనగర్ కాలనీలో శ్రావణమాస సమాప్త కార్యక్రమంలో భాగంగా శ్రీ బసవేశ్వర స్వామి ఆలయంలో మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బసవేశ్వర స్వామి ఆలయంలో తాగునీటి కోసం అందెల శ్రీరాములు తన సొంత నిధులతో బోరును వేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీధర్ గౌడ్, బుడుమల యాదగిరి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'కామన్ యూనివర్సిటీ యాక్ట్ ప్రవేశ పెట్టాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

నూతన విద్యా విధానంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో కామన్ యూనివర్సిటీ యాక్ట్ ప్రవేశ పెట్టాలని అఖిల భారతీయ సైక్షిక్ మహాంఘ్ (ఏబీఆర్‌యస్‌యం) బృందం డిమాండ్ చేసింది. అఖిల భారతీయ సైక్షిక్ మహాంఘ్(ఏబీఆర్‌యస్‌యం) అధ్యక్షులు జగదీష్ ప్రసాద్ సింఘాల్, సంఘటన మంత్రి మహేంద్ర కపూర్, సహ సంఘటన మంత్రి గుంత లక్ష్మణ్ జి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఆచార్య జగదీష్ కుమార్‌ను కలిసి ఉన్నత విద్యలో అధ్యాపకుల పెండింగ్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా నూతన విద్యా విధానంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో కామన్ యూనివర్సిటీ యాక్ట్ ప్రవేశ పెట్టి, ఉన్నత విద్యాలయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులైన ఆచార్యుల నియామకం తక్షణమే చేపట్టాలన్నారు. 2018 యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విధి విధానాలు తక్షణమే ఇంప్లిమెంట్ చేయాలన్నారు. డిగ్రీ కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు పీహెచ్‌డీ కోర్స్ వర్క్ ను ఇన్ సర్వీస్‌గా పరిగణించాలన్నారు. కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం (సిఏఎస్) ఎలిజిబులిటీ డేటు నుండి ఇవ్వాలన్నారు. అధ్యాపకులకు పీహెచ్డీ ప్రవేశ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, అదేవిధంగా గ్రంథ పాలకులకు ఫిజికల్ డైరెక్టర్లకు, రీసెర్చ్ సైంటిస్టులకు టీచర్లతో పాటు సమాన ప్రమోషన్లు, జీతభత్యాలు, పదవీ విరమణ వయస్సును కల్పించాలని కోరారు. అఖిల భారతీయ సైక్షిక్ మహాంఘ్(ఏబీఆర్యస్యం) ఉన్నత విద్య లో ఉన్నటువంటి సమస్యలు, పరిష్కారాలపై నిరంతరం ప్రయత్నం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఏబీ ఆర్య స్యం శా ఖ అధ్యక్షులు ఆచార్య కిషన్, జనరల్ సెక్రె టరీ డాక్టర్ ఏలూరి, యాదయ్య సెక్రటరీ జగన్, వైస్ ప్రెసి డెంట్, టిజిజిసిటిఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె భాస్కర్ ఏబీ ఆర్‌ఎస్ యం జాతీయ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గా నగర్ కాలనీలో పర్యటన



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో మంగళవారం డిప్యూటీ కమిషనర్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పర్యటించారు. దుర్గానగర్ కాలనీ నందు రోడ్డు మీద ఉన్న 'క్యాచ్ పిట్' కూలిపోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే దానికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. వాహన, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 4 దశరథ్, జీహెచ్ఎంసీ ఈఈ కోటేశ్వరరావు, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, దుర్గా నగర్ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

'వృద్ధులకు మా వంతు సాయం చేస్తాం'



నవతెలంగాణ - హయత్ నగర్

వృద్ధులకు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హయత్ నగర్ బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు డ్యాగాల రాకేష్ కుమార్ అన్నారు. హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ జన్మదిన సందర్భంగా మంగళవారం రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో హెల్ప్ ఫర్ గుడ్ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు. తర్వాత పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. అనంతరం వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, వధులాపురం జంగయ్య, వంశీ కృష్ణ, గోపి, సతీష్, మహేష్, కృపాకర్, హరికృష్ణ, ప్రభు, గణేష్ పాల్గొన్నారు.

తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర 3వ మహాసభల ఆహ్వాన కమిటీ ఉపాధ్యక్షులుగా విజయ భాస్కర్



నవతెలంగాణ- ధూల్ పేట్

తెలంగాణ రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర మూడవ మహాసభల ఆహ్వాన కమిటీ ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎస్. విజయ భాస్కర్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాపోలు సుదర్శన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోని తెలంగాణ సారస్వత పరిషత్తులో అక్టోబర్ 1, 2 తేదీల్లో జరిగే మహాసభల్లో 33 జిల్లాల కవులు, రచయితలు, కళాకారులు, సినీ రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ వృత్తి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేస్తూ, ప్రవృత్తి రీత్యా సాహిత్య సామాజిక రంగాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) పాత్ర సమకాలీన పరిస్థితుల్లో ఎంతో అవసరమని కవులు, రచయితలు, కళాకారులు అభ్యుదయ భావాలు కలిగి రచనలను చేయాలని, డాక్టర్.ఎస్. విజయ భాస్కర్ రచనలు, కవితలు, సాహిత్యం సామాజిక దృక్పథంతో రాసినవేనని ఆయన పేర్కొన్నారు.

50వ రోజుకు చేరిన దళితుల దీక్ష



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02లో మా భూములు మా హక్కు, మా భూమి మాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దళితులు చేపట్టిన నిరధిక నిరసన దీక్షలు మంగళవారం నాటికి 50వ రోజుకు చేరినట్లు దళిత నాయకులు గుడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అక్కడే వంటలు చేకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితులు కర్రె యాదయ్య, పుట్టగళ్ల వెంకటయ్య, కర్రె లక్షమ్మ, పుట్టగళ్ల ఎల్లమ్మ, కర్రె పొచ్చమ్మ, గుడ్ల రాములు, అనసూయ, రొడ్డ అనిత, జ్యోతి, కర్రె ముత్యాయ, యాదయ్య, పుట్టగళ్ల మధుసూదన్, కర్రె మహేందర్ రొడ్డ అంజమ్మ, కర్రె రమేష్, పుట్టగళ్ల చింటూ, కర్రె ఉమాకాంత్, ధన్ రాజ్, గుడ్ల మహేందర్, కర్రె సురేష్, రొడ్డ విజయ, అగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిగ్లీపూర్‌లో ఘనంగా గణపతి పూజ



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని పిగ్లీపూర్ గ్రామం సాయి నగర్ కాలనీలో మంగళ వారం బీఆర్ఎస్ యువ నాయ కులు కోట ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ప్రతి ష్ఠించి పూజలు నిర్వహించారు. ఈ పూజలో కోట నిర్మలమ్మ రాంరెడ్డి దంపతులు, కోట సుజాత ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, సాయి నగర్ కాలనీ వాసులు, పిగ్లీపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకోవాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

విధి నిర్వహణలో ఉండే మున్సిపల్ ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకోవడం ప్రాముఖ్యమని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ ఏ. శైలజ అన్నారు. జీహెచ్ఎంసీ భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ బీఎంఈయూ (బిఎంఎస్) ఆధ్వర్యంలో టి ఎక్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సహకారంతో మంగళవారం చాంద్రాయణగుట్ట నర్కి పూల్ బాగ్‌లోని చార్మినార్ జోన్ జోనల్ కార్యాలయంలో ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు నిర్వహించగలు గుతా రని, కుటుంబాన్ని కూడా పోషించగలుగుతారని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జోనల్ ఏఎంసీ రాజా రావు, బీఎంఎస్ అధ్యక్షులు జి.రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టీ. కృష్ణ, జోనల్ కమిషనర్ పిఏ గుంటు గిరిబాబు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కోశాధికారి ఆర్. కృష్ణ, బీఎంఎస్ ఖైరతాబాద్ జోనల్ అధ్యక్షులు జి. సుదర్శన్, ఎల్బీనగర్ జోనల్ అధ్యక్షులు ఎం. యాదగిరి, చార్మినార్ జోనల్ కార్యదర్శి వెంకటస్వామి, టిఎక్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ కీర్తిక రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రాజ్, జనరల్ మెడిసిన్ డాక్టర్ మురళి భరద్వాజ్, డెంటల్ డాక్టర్ కమరన్, వైస్ ప్రెసిడెంట్ శోభన్ కుమార్, కార్పొరేట్ రిలేషన్ టీం జయంత్, కార్పొరేట్ రిలేషన్ గ్రూప్ ప్రెసిడెంట్ డాక్టర్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని వినతి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని కోరు తూ బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు తెలుగు నేలపై మాదిగ, మాదిగ ఉపకులాల భవిష్యత్ అయిన ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీ సాధన కోసం జరుగుతున్న పోరును గుర్తు చేశారు. ప్రస్తుత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టే విధంగా పార్లమెంట్‌లో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెట్టకపోతే..తెలంగాణలో బీజేపీ పార్టీని మాదిగల ద్రోహిగా గుర్తిస్తాం అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ మాదిగ, డివిజన్ నాయకులు రాజు, శేఖర్, బుచ్చన్న, రవి, చిరంజీవి, లింగం, మౌలాలి, వెంకటేష్, నాగరాజు, మొగులయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.